# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 235 | బుధవారం 6 మార్చి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# బీఆర్ఎస్‌తో బీఎస్పీ పొత్తు



- లోక్‌సభ ఎన్నికల్లో పొత్తుగా పోటీ చేయాలని బీఆర్ఎస్-బీఎస్పీ నిర్ణయం
- మాయవతితో చర్చించనున్న కేసీఆర్
- నాగర్ కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోటీ చేసే ఛాన్స్
- మరో రెండు, మూడ్రోజుల్లో రానున్న స్పష్టత!

హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల కోసం తెలంగాణలో బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు ఖరారైంది. కలిసి పోటీ చేయాలని ఇరు పార్టీల నేతలు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కలిసి పొత్తుపై చర్చించారు. అయితే.. తెలంగాణను కాపాడేందుకే బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటున్నామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కలిసి ఆయన మీడియా ముందు మాట్లాడారు. బీఆర్ఎస్, బీఎస్పీ చాలా అంశాల్లో కలిసి పని చేసింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించాం. కేవలం ఆర్ఎస్ ప్రవీణ్‌తోనే ఇప్పుడు మాట్లాడాం. రేపు బీఎస్పీ అధినేత్రి మాయవతితో మాట్లాడతా. కచ్చితంగా కలిసి పోటీ చేస్తాం. సీట్ల పంపకాలపై త్వరలోనే ప్రకటన చేస్తాం అని కేసీఆర్ చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. నాలుగు నెలలు కాకముందే కాంగ్రెస్ పై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. బీజేపీ, కాంగ్రెస్‌తో రాజ్యాంగానికి ముప్పు ఉంది. రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర జరుగుతోంది. ఆ రెండు పార్టీలను కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. మా స్నేహం తెలంగాణ ను పూర్తిగా మారుస్తుంది అని అన్నారు. ఇక పొత్తు ఖరారు నేపథ్యంలో.. లోక్‌సభ ఎన్నికల్లో -మిగతా3లో



## రక్షణరంగ బడ్జెట్‌ను మరింత పెంచిన చైనా

- ఈ ఏడాది చైనా తన రక్షణ బడ్జెట్‌ను 7.2 శాతం మేరకు పెంచింది
- ఈ ఏడాది చైనా రక్షణ బడ్జెట్ 1.67 ట్రిలియన్ యువాన్లకు చేరుకుంది
- చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక
- ఇది భారతదేశ బడ్జెట్ కంటే మూడు రెట్లు అధికం.

# నా కుటుంబంలో ఎవరూ పోటీ చేయట్లేదు

- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- తన కుటుంబంలో ఎవరూ ఎంపీగా పోటీ చేయరని స్పష్టం
- సీఎంను ఎమ్మెల్యేలు కలిస్తే ఏదో జరుగుతున్నట్లుగా మాజీ సీఎం కేసీఆర్ చేశారు
- తమ ప్రభుత్వం ఎందుకు పడిపోతుందో విమర్శించే వారే చెప్పాలి
- కేసీఆర్ పాలనలో వందేళ్ల విధ్వంసం చేస్తే.. వంద రోజుల్లో తమ ప్రభుత్వం పట్టాలెక్కించే ప్రయత్నం చేస్తుంది



హైదరాబాద్:

పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి తమ్ముడు కొండల్‌రెడ్డి మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారంపై సీఎం రేవంత్ స్పందించారు. తన కుటుంబంలో ఎవరూ ఎంపీగా పోటీ చేయరని స్పష్టం చేశారు. తనను ఇతర పార్టీ ఎమ్మెల్యేలు కలవడంలో ఎలాంటి రాజకీయం లేదని తెలిపారు. సీఎంను ఎమ్మెల్యేలు కలిస్తే ఏదో జరుగుతున్నట్లుగా మాజీ సీఎం కేసీఆర్ చేశారని మండిపడ్డారు. మంగళవారం నాడు సచివాలయంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఎందుకు పడిపోతుందో విమర్శించే వారే చెప్పాలని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాని కేసీఆర్ ప్రతిపక్ష నేత ఎలా అవుతారని నిలదీశారు. దేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెద్దన్న అవుతారన్నారు. కేసీఆర్ పాలనలో వందేళ్ల విధ్వంసం చేస్తే..వంద రోజుల్లో తమ ప్రభుత్వం పట్టాలెక్కించే ప్రయత్నం చేస్తుందని అన్నారు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన మిత్రుడేనని.. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటే ఏమి కాదన్నారు. తమ ప్రభుత్వ పరిపాలన -మిగతా3లో

# ఆ విషయం.. సీఎం రేవంత్ రెడ్డినే అడగండి

- తెలంగాణలో ప్రధాని మోదీ సభలు సూపర్ సక్సెస్ అయ్యాయి
- బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి అయినట్లా?
- ఆరు గ్యారంటీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం



హైదరాబాద్

ప్రధాని నరేంద్ర మోదీని.. సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్న అని ఎందుకన్నారో.. వెళ్లి ఆయన్నే అడగండి అంటూ బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీని.. సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్న అన్నంత మాత్రాన కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి అయినట్లా? అంటూ ప్రశ్నించారు. పెద్దన్న అని రేవంత్ రెడ్డి అనడంపై విపక్షాలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని... అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అంశమని చెప్పారు. తెలంగాణలో ప్రధాని మోదీ సభలు సూపర్ సక్సెస్ అయ్యాయని కిషన్ రెడ్డి చెప్పారు. మ్యానిఫెస్టో కోసం రేపటి నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. ఆరు గ్యారంటీల అమలు కోసం కాంగ్రెస్ -మిగతా3లో

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది




- తెలంగాణ 'గేట్‌వే ఫర్ సౌత్ ఇండియా'
- ఇవాళ రెండోరోజు తెలంగాణ ప్రజలతో ఉండటం సంతోషం
- సంగారెడ్డి నుంచి రూ. 7వేల కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నాం
- ఎవియేషన్ రంగంలో తెలంగాణకు లబ్ధి చేకూరుతోంది
- పదేళ్లలో దేశంలో ఎయిర్‌పోర్టుల సంఖ్య రెట్టింపు అయింది
- వికసిత్ భారత్ దిశగా మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది
- దేశంలో తొలి ఎవియేషన్ సెంటర్‌ను బేగంపేటలో ఏర్పాటు చేశాం
- ఘట్‌కేసర్- లింగంపల్లి మధ్య ఎంఎంటీఎస్ ప్రారంభించాం

సంగారెడ్డి

ప్రధానమంత్రి 'నరేంద్ర మోదీ' మంగళవారం తెలంగాణ లోని సంగారెడ్డిలో రూ.7200 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఇక్కడ జరిగిన కార్యక్రమంలో మోదీ ప్రసంగిస్తూ.. తెలంగాణ ప్రగతికి తన నిబద్ధతను వివరించారు. రాష్ట్రాల అభివృద్ధే దేశాభివృద్ధి అనే స్ఫూర్తితో తాను పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణను 'గేట్‌వే ఆఫ్ సౌత్ ఇండియా' అని పిలవవచ్చని ఈ సందర్భంగా మోదీ అన్నారు. తెలంగాణలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని, గత పదేళ్లుగా తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కేంద్రం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ రోజు 140 కోట్ల భారతీయులు -మిగతా3లో

### తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో
# డీఎస్పీ ప్రణీత్ కుమార్ సస్పెన్షన్

- హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లకూడదని ఆదేశాలు
- బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లుగా ఆరోపణలు
- కేసులో బయటకు కీలక విషయాలు
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు గుర్తించిన అధికారులు



హైదరాబాద్:

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ డీఎస్పీగా పని చేసిన ప్రణీత్ కుమార్‌ను తెలంగాణ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో కీలక విషయాలు బయటకు వచ్చాయి. దీంతో ప్రణీత్ కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాదు, ఆయనను హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లకూడదని ఆదేశాలు జారీ చేసింది. -మిగతా3లో

# సీఎం సిద్ధరామయ్య, మంత్రులకు బాంబు బెదిరింపులు

ఇటీవల కాలంలో బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాలు, ప్రముఖులను టార్గెట్ చేసుకొని కొంతమంది బెదిరింపులకు పాల్పడుతున్నారు. బాంబు బెదిరింపులు నిజమో, అబద్ధమో తేల్చేందుకు పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు తలలు పట్టుకుంటున్నాయి. తాజాగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతోసహా పలువురు మంత్రులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. మంగళవారం అనే ఈమెయిల్ ద్వారా బెదిరింపు వచ్చినట్లు అధికారులు తెలిపారు. బెదిరింపు మెయిల్ అందుకున్న వారిలో సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, హోంమంత్రి జీ పరమేశ్వరతోపాటు పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు. తమకు 2.5 మిలియన్ డాలర్లు(దాదాపు రూ. 20 కోట్లు) ఇవ్వకపోతే కర్ణాటక వ్యాప్తంగా బస్సులు, రైళ్లు దేవాలయాలు, హోటళ్లు వంటి బహిరంగ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున్న పేలుళ్లు జరుపుతామని హెచ్చరించారు. దీనిపై బెంగళూరు సిటీ క్రైం బ్రాంచ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లతో పాటు పోలీసు సిబ్బంది తనిఖీ చేపట్టారు. 'సినిమా ట్రైలర్‌పై మీ అభిప్రాయం ఏమిటి? మీరు మాకు 2.5 మిలియన్ డాలర్లు అందించకపోతే, కర్ణాటక అంతటా బస్సులు, రైళ్లు, దేవాలయాలు, హోటళ్లు



వంటి బహిరంగ ప్రదేశాల్లో పెద్ద పేలుళ్లు జరుపుతాము. "మేము మీకు మరో ట్రైలర్ చూపించాలనుకుంటున్నాము. అంబారీ ఉత్సవ్ బస్సులో బాంబును పేల్చబోతున్నాం. అంబారీ ఉత్సవ్ బస్సు పేలుడు తర్వాత, మా డిమాండ్లను సోషల్ మీడియాలో లేవనెత్తుతాము. మీకు పంపిన మెయిల్ స్క్రీన్‌షాట్‌లను అప్‌లోడ్ చేస్తాం. మా నెక్స్ పేలుడు గురించి త్వరలోనే ట్వీట్ చేస్తాం.' అని మెయిల్‌లో పేర్కొన్నారు.

## ఇక ట్రైన్ జర్నీలోనూ స్విగ్గీ ఫుడ్ డెలివరీ




స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ యాప్స్‌తో నచ్చిన ఆహారాన్ని.. ఉన్న చోటుకే తెప్పించుకుని తినేస్తున్నాం. ఈ డెలివరీ సర్వీసులు దాదాపు నగరాలకే పరిమిత మయినప్పటికీ, స్విగ్గీ మాత్రం 'ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్' తో ఒప్పందం కుదుర్చుకుని మరో అడుగు ముందు వేసింది. స్విగ్గీ ఫుడ్ మార్కెట్‌ప్లేస్ అండ్ ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మధ్య జరిగిన అవగాహన ఒప్పందం ప్రకారం ఇకపైన రైళ్లలో ప్రీ-ఆర్డర్ చేసిన ఆహారాన్ని డెలివరీ చేయడానికి స్విగ్గీ సన్నద్ధమైంది. ఈ సర్వీస్ మార్చి 12 నుంచి ప్రారంభమవుతుంది. ప్రారంభంలో స్విగ్గీ ఈ సర్వీసును బెంగళూరు, భువనేశ్వర్, విశాఖపట్నం, విజయవాడ రైల్వే స్టేషన్లకు మాత్రమే పరిమితం చేసింది. రానున్న రోజుల్లో 59 కంటే ఎక్కువ రైల్వే స్టేషన్లకు ఈ సర్వీసును విస్తరిం చనున్నట్లు సమాచారం. రైళ్లలో ప్రయాణించే సమయం లో నచ్చిన ఫుడ్?ను ప్రీ-ఆర్డర్? చేయడానికి ముం దుగా ఐఆర్?సీటీసీ యాప్‌లో పీఎన్?ఆర్? నెంబర్ ఎంటర్? చేయాల్సి ఉంటుంది. తర్వాత తాము ఏ స్టేషన్?లో అయితే ఆహారాన్ని రిసీవ్? చేసుకోవాలను కుంటున్నారా.. ఆ రైల్వే స్టేషన్?ను సెలెక్ట్? చేసుకోవాల్సి ఉంటుంది. ఆలా చేసుకున్న తరువాత మీకు మీరు ఎంచుకున్న ఫుడ్?ను స్విగ్గీ డెలివరీ బాయ్స్? తీసుకొచ్చి డెలివర్? చేస్తారు. స్విగ్గీతో ఏర్పడ్డ ఈ భాగస్వామ్యం ప్రయాణీకులకు మరింత సౌలభ్యంగా ఉంటుందని, వారు కోరుకునే ఆహరం ఎంపిక చేసుకునే అవకాశం ఇందులో లభిస్తుందని, ఇది వారి ప్రయాణాన్ని మరింత సంతోషంగా మార్చడంలో ఉపయోగపడుతుందని %×=జుజ% ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ కుమార్ జైన్ అన్నారు.

## 'ఎన్నికలు రావచ్చు, పోవచ్చు' - మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి 'మమతా బెనర్జీ' (%మీఖఎఖ్ఞ దీ్ఖఅవతీయవవ%) రాష్ట్రంలో తమ పార్టీ ఆధిపత్యాన్ని గురించి వివరిస్తూ.. 'ఎన్నికలు రావచ్చు, పోవచ్చు' కానీ తృణమూల్ కాంగ్రెస్ మాత్రం అధికారాన్ని కొనసాగిస్తుందని ఉద్ఘాటించారు. తూర్పు మేదినీపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మమతా బెనర్జీ మాట్లాడుతూ.. ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు నినాదాలు చేసే వారు కూడా రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ తప్పకుండా అధికారంలో కొనసాగుతుందని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ నుంచి కొందరు వస్తుంటారు, ఎన్నికలు అయిన తరువాత మళ్ళీ కన్పించరని, ఎవరైనా చనిపోయినా రారు అని బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని మమతా బెనర్జీ టార్గెట్ చేస్తూ వ్యాఖ్యానించారు. ఇదిలావుండగా.. లోక్‌సభ ఎన్నికలకు ముందు తృణమూల్ కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది, ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాయ్ ఆదివారం తన పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. పార్టీలో తనకు గౌరవం లేదని భావించి రాజీనామా చేసినట్లు రాయ్ స్పష్టం చేశారు.



# భారత బలగాలకు మాల్దీవుల అధ్యక్షుడి అల్టిమేటం



**మాలె:** మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు మరోసారి భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కాడు. మే 10 తర్వాత భారత్‌కు చెందిన ఓ ఒక్క మిలిటరీ సిబ్బంది తమ దేశంలో ఉండకూదని తెలిపారు. కనీసం సివిల్ డ్రెస్సుల్లో కూడా తమ భూభాగంలో తిరగడానికి వీలు లేదంటూ మంగళవారం పేర్కొన్నారు. సైనిక సహకారంపై చైనాతో మాల్దీవులు కీలక ఒప్పందం కుదుర్చుకున్న గంటల వ్యవధిలోనే ముయిజ్జు ఈ తీవ్ర వ్యాఖ్యలు చేయడం గమనార్హం 'భారత సైన్యం ఉపసంహారణలో మా ప్రభుత్వం విజయం సాధించింది. కానీ దీనిని చూసి తట్టుకోలేని కొంత మంది (విపక్షాలు) తప్పుడు విషయాలను వ్యాప్తిచేస్తున్నారు. కొత్త ట్విస్ట్‌లు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇండియన్ మిలిటరీ ఇక్కడి నుంచి వెళ్లడం లేదని.. వారు తమ యూనిఫామ్‌లను పౌర దుస్తులుగా మార్చుకొని మళ్లీ తిరిగి వస్తున్నారని ఆరోపిస్తున్నారు. కానీ అలాంటి అనుమానాలేం పెట్టుకోవద్దు. మే 10 తర్వాత భారత బలగాలు మాల్దీవుల్లో ఉండవు. యూనిఫామ్‌లో అయినా లేదా సివిల్ దుస్తుల్లోనూ ఎవరిని ఉండనివ్వం' అని స్పష్టం చేశారు. మాల్దీవులలోని మూడు వైమానిక స్థావరాల్లో ఒకదానిలో విధులు నిర్వర్తిస్తున్న భారత సైనిక సిబ్బందిని మార్చి 10లోగా మిగతా రెండు స్థావరలాల్లోని బలగాలను మే 10 నాటికి వెనక్కి వెళ్లిపోవాలని మాల్దీవులు విదేశాంగమంత్రిత్వ శాఖ తెలిపింది. దీనిపై ఢిల్లీలో ఫిబ్రవరి 2న ఇరు దేశాల ప్రతినిధులు సమావేశమయ్యారు. తమ బలగాల స్థానంలో సమర్థులైన సాంకేతిక సిబ్బందిని నియమించేందుకు భారత్ పెట్టిన షరతును మాల్దీవులు అంగీకరించింది. దీంతో గతవారమే మాల్దీవుల్లో బాధ్యతలు స్వీకరించడానికి భారత సాంకేతిక బృందం అక్కడికి చేరుకుంది కాగా మాల్దీవుల్లో మూడు వైమానిక స్థావరాల్లో 88 మంది భారత మిలిటరీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీరు రెండు హెలికాప్టర్లు ఒక డోర్నియర్ విమానాల ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా మాల్దీవుల ప్రజలకు మానవతా సాయం, వైద్యం కోసం తరలింపు వంటి సేవలను అందిస్తున్నారు. అయితే ముయిజ్జు గత సంవత్సరం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్‌పై వ్యతిరేక వైఖరిని అవలంభిస్తున్నారు.

# త్వరలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్?

దేశం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 2024 లోక్‌సభ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 14 లేదా 15న ప్రకటించే అవకాశం ఉంది. 2019లో ఏడు దశల్లో ఎన్నికలు నిర్వహించినట్లుగానే ఈ సారి ఎన్నికలు అదే తరహాలో నిర్వహించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి. మీడియా కథనాల ప్రకారం మొదటి దశ లోక్‌సభ ఎన్నికల ఓటింగ్ ఏప్రిల్ రెండవ వారంలో జరగనుండగా.. మార్చి 14 నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.



**టార్గెట్ 400**

కాగా, 2019లో ఏడు దశల్లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 303 సీట్లు గెలుచుకున్న బీజేపీ రెండోసారి కేంద్రంలో అధికారం చేపట్టింది. కాంగ్రెస్ కేవలం 52 సీట్లకే పరిమితమైంది. అయితే ఈ సారి బీజేపీ ఒంటరిగా 370 సీట్లు, ఎన్డీయేకు 400 సీట్లు రావాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాంగ్రెస్ పార్టీ ఆలోచనల్లోనూ అవుట్‌డేట్ అయ్యిందని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కనీసం 40 సీట్లైనా రావాలని పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు.

# ఎలక్టోరల్ బాండ్లు: మోదీ సర్కారుపై ఖర్గే సంచలన ఆరోపణలు

**న్యూఢిల్లీ:** రాజకీయ పార్టీలకు గుప్త విరాళాలందించే ఎలక్టోరల్ బాండ్ల అంశంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ సంచలన ఆరోపణలు చేసింది. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా పార్టీలకు అందిన విరాళాల వివరాలు ఎన్నికల సంఘానికి(ఈసీ) అందించడంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) చేస్తున్న జాప్యానికి మోదీ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ జాతీయ అధ్యకక్షుడు మల్లిఖార్జున ఖర్గే మంగళవారం ఆరోపించారు. జాతీయ బ్యాంకును మోదీ ప్రభుత్వం రక్షణ కవచంలా వాడుకుంటోందన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ టర్మ్ జూన్ 16తో ముగుస్తుందనగా ఎస్బీఐ జూన్ 30దాకా గడువు కోరడమేంటని ఖర్గే ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా అత్యధికంగా అక్రమ లావాదేవీలు జరిపింది మోదీ బీజేపీయేనన్నారు. మార్చి 6వ తేదీకల్లా ఈసీకి బాండ్ల వివరాలందించాల్సిన ఎస్బీఐ డెడ్‌లైన్‌ను జూన్ 30 దాకా పొడిగించాలని తాజాగా సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. నిజానికి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు విరాళాలందించిన 44వేల434 కంపెనీలు, వ్యక్తుల వివరాలను సిద్ధం చేయడానికి 24 గంటల కంటే ఎస్బీఐకి ఎక్కువ సమయం పట్టదని నిపుణులు వాదిస్తుండటం గమనార్హం. కాగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పార్టీల పేరు మీద విడుదల చేసే ఎలక్టోరల్ బాండ్లను కంపెనీలు, వ్యక్తులు కొనుక్కుంటే రాజకీయ పార్టీల ఖాతాల్లో ఆ నిధులు జమవుతాయి. ఎవరు బాండ్లు కొనుగోలు చేస్తారనేది రహస్యంగా ఉంచుతారు. అయితే ఈ స్కీమ్‌లో పారదర్శకత లేదని దాఖలైన పిల్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని వాటి వివరాలను ఎన్నికల సంఘానికి వెంటనే అందించాలని ఎస్బీఐని ఆదేశించింది.



## రక్షణరంగ బడ్జెట్‌ను మరింత పెంచిన చైనా



చైనా తన రక్షణరంగ బడ్జెట్‌ను నిరంతరం పెంచుకుంటూ పోతోంది. ఈ ఏడాది చైనా తన రక్షణ బడ్జెట్‌ను 7.2 శాతం మేరకు పెంచింది. ఈ పెంపుతో ఈ ఏడాది చైనా రక్షణ బడ్జెట్ 1.67 ట్రిలియన్ యువాన్లకు (231 బిలియన్ డాలర్లు.. ఒక బిలియన్ అంటే రూ. ఒక కోటి) చేరుకుంది. చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ వార్షిక నివేదికలో ఈ వివరాలు వెల్లడించింది. అమెరికా తర్వాత రక్షణ బడ్జెట్‌కు అత్యధిక కేటాయింపులు చేస్తున్న రెండో దేశం చైనా. ఇది భారతదేశ బడ్జెట్ కంటే మూడు రెట్లు అధికం. రక్షణరంగాన్ని ఆధునీకరించే విషయంలో భారత్ కంటే చైనా చాలా ముందున్నట్లు కనిపిస్తోంది. దీనికి కారణం చైనా భారీ రక్షణ బడ్జెట్. 2024కి భారతదేశ రక్షణ బడ్జెట్ రూ. 6,21,541 కోట్లు. ఇది దాదాపు %వి%74.8 బిలియన్లు. అయితే 2024కి చైనా బడ్జెట్ సుమారు %వి%232 బిలియన్లు. ఇది భారతదేశ బడ్జెట్ కంటే అత్యధికం. చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ తన ఆర్మీ పీఎల్‌ఏను 2027 నాటికి ఆధునీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇదే రక్షణ రంగ బడ్జెట్ పెరుగుదలకు కారణం. సైనికుల సంఖ్య పరంగా చైనా సైన్యం అతిపెద్దది. చైనా సైన్యంలో రెండు రాకెట్ దళాలు ఉన్నాయి. ఈ రాకెట్ ఫోర్స్ అణ్వాయుధాల ఆపరేషన్‌ను నిర్వహిస్తుంది. చైనా తన రాకెట్ బలగాన్నిరహస్యంగా విస్తరిస్తున్నదనే ఆరోపణలున్నాయి.

## ఎన్నికల్లో అలాంటి వాటికి తావులేదు





దేశంలో ఎన్నికల ప్రచారం ఇప్పటికే మొదలైపోయింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ జెండా ఎగురవేయడానికి కావలసిన ప్రయత్నాలు చేస్తున్నారు. కీలక నేతల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఈ తరుణంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. అన్ని పార్టీలకు సరైన ప్రాధాన్యత ఉండేలా పశ్చిమ బెంగాల్ బ్యూరోక్రసీకి కచ్చితమైన ఆదేశాలు జారీ చేశామని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఎలాంటి హింసాకాండకు తావు లేదని, ఆలా జరిగితే సహించేది లేదని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఈ రోజు (మంగళవారం) ప్రకటించారు. విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, రాష్ట్రంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, హింస రహిత ఎన్నికలను నిర్వహించడమే ఎన్నికల సంఘం లక్ష్యమని.. ఎన్నికల్లో భయానికి, బెదిరింపులకు తావు లేదని, అధికార యంత్రాంగం పక్షపాత ధోరణిని సహించేది లేదని రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో తగిన సంఖ్యలో కేంద్ర బలగాలను మోహరిస్తామని, దీంతో తప్పకుండా ఎన్నికలు సజావుగా జరుగుతాయని ఆయన అన్నారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదు వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీలకు చెప్పినట్లు, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుంటే.. ఆ తరువాత పరిణామాలు తీవ్రంగా ఉంటాయని రాజీవ్ అన్నారు. కాబట్టి పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా ఉండాలని, జిల్లా స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## 'జై శ్రీరాం' అంటూనే ఆకలితో చావాలనుకుంటున్నారు



**భోపాల్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత, వయ నాడ్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఓ వైపు దేశంలో నిరుద్యోగం, ఉపాధి లేక ఆకలి చావులు పెరిగిపోతు న్నాయని.. మరోవైపు ప్రధాని మోదీ మాత్రం 'జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేయాలని చెబుతున్నారని మండిపడ్డారు. ప్రజలతో 'జై శ్రీరాం' అని చెప్పిపిస్తూ.. వారు ఆకలితో చనిపోవాలని ప్రధాని కోరుకుంటున్నారని ఆరోపించారు. మంగళవారం మధ్యప్రదేశ్‌లోని సారంగ్‌పూర్‌లో భారత్ జోడో న్యాయ యాత్ర యాత్రలో భాగంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.. యాత్రలో భాగంగా రాహుల్‌కు ' మోదీ, మోదీ, జై శ్రీరాం' అనే నినాదాలతో బీజేపీ కార్యకర్తలు వ్యంగ్యంగా ఆహ్వానం పలికారు. బీజేపీ శ్రేణుల చర్యపై స్పందించిన రాహుల్.. మోదీపై విమర్శలు గుప్పించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని, ఉద్యోగాలు లేక యువత సోషల్ మీడియాలో రోజంతా రీల్స్ చూస్తూ గడుపుతున్నారని అన్నారు. 'మీరు రోజంతా ఫోన్‌లు చూస్తూ.. జై శ్రీరామ్ అని నినాదాలు చేసి, ఆకలితో చనిపోవాలని ప్రధాని కోరుకుంటున్నారు' అని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ అగ్నివీర్ పథకంపై రాహుల్ మాట్లాడుతూ.. గతంలో సాయుధ దళాలు యువతకు రెండు హామీలు ఇచ్చాయని, యువతకు పెన్షన్ ఇవ్వడంతోపాటు వారు మరణిస్తే సరైన గౌరవం పొందుతారని చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అగ్నివీర్ పథకం కింద నలుగురిని తీసుకొని ముగ్గురిని వదిలేస్తారని.. ఆ ముగ్గురిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలే ఉంటారని విమర్శించారు. పాకిస్తాన్‌తో పోలిస్తే భారతదేశంలో నిరుద్యోగం రెట్టింపుగా ఉందని రాహుల్ అన్నారు. ఆదివారం గ్వాలి యర్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్ర మధ్య జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ నేత మాట్లాడుతూ.. భారత్‌లో నిరుద్యోగం 23 శాతంగా ఉంటే పాక్‌లో 12 శాతం ఉందన్నారు. బంగ్లాదేశ్, భూటాన్‌ల కంటే దేశంలో నిరుద్యోగ యువత సంఖ్య ఎక్కువగా ఉందని, భారతదేశ నిరుద్యోగిత రేటు గత 40 ఏళ్లలో ఇదే అత్యధికమని ఆయన పేర్కొన్నారు.

## రాజకీయాల్లోకి అభిజిత్ గంగోపాధ్యాయ.. త్వరలో ఆ పార్టీలోకి



'అభిజిత్ గంగోపాధ్యాయ' కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి పదవికి రాజీనామా చేసిన తరువాత.. బీజేపీలో చేరుతున్నట్లు ఈ రోజు ప్రకటించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 7న బీజేపీలో చేరనున్నట్లు తెలిపారు. బెంగాల్‌లో టీఎంసీ అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న జాతీయ పార్టీ కాబట్టి బీజేపీలో చేరుతున్నట్లు అభిజిత్ గంగోపాధ్యాయ ప్రకటించారు. జస్టిస్ గంగోపాధ్యాయ న్యాయమూర్తిగా తన పనిని పూర్తి చేసినట్లు, చివరి రోజు పెండింగ్‌లో ఉన్న 60 విషయాలను పరిష్కరించినట్లు, ఒక కేసును హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రిఫర్ చేసినట్లు వెల్లడించారు. హైకోర్టులో ప్రాక్టీస్ లాయర్‌గా 24 ఏళ్లపాటు పనిచేసిన జస్టిస్ గంగోపాధ్యాయ 2018 మే 2న అదనపు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు అధికారిక రికార్డుల ప్రకారం జూలై 30, 2020న శాశ్వత న్యాయమూర్తి హోదాను పొందారు.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

-మొదటి పేజి తరువాయి

అభివృద్ధి చెందాలని దానికోసం నిర్ణయించుకున్నట్లు మోదీ వెల్లడించారు. తప్పకుండా 2047కు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి ఆధునిక మౌలిక సదుపాయాలు చాలా అవసరం. అందువల్ల, ఈ ఏడాది బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల కోసం కేంద్రం రూ.11 లక్షల కోట్లు కేటాయించింది. ఇందులో తెలంగాణ గరిష్ట ప్రయోజనం పొందాలని కేంద్రం కోరుతోందని పేర్కొన్నారు.

ఇప్పుడు ప్రారంభించిన ప్రాజెక్టులలో ఎక్కువ శాతం రోడ్డు, రైలు, పెట్రోలియం, న్యాచురల్ గ్యాస్ వంటి రంగాలకు సంబంధించినవి ఉన్నాయని వెల్లడించారు. అంతే కాకుండా పౌర విమానయాన రంగంలో రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ కార్యకలాపాలను అప్‌గ్రేడ్ చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ కేంద్రాన్ని ప్రధాన మంత్రి ప్రారంభించారు.


బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల స్కాముల బంధం గట్టిది: ప్రధాని

బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య స్కాముల బంధం గట్టిది: ప్రధాని తెలంగాణలో బీఆర్ఎస్ కుంభకోణాలు చూసి ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశమిచ్చారు అయితే బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటే బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య కుంభకోణాల బంధం బలంగా ఉంది కాళేశ్వరంలో బీఆర్ఎస్ దోచుకుంటే విచారణ పేరుతో కాంగ్రెస్ దోచుకుంది. కాంగ్రెస్ తెలంగాణను కొత్త ఏటీఎంగా మార్చుకుంది కాంగ్రెస్ సర్కారు ఆటలు ఎక్కువ కాలం సాగవు మోదీ సర్కారులో ఎయిర్ దాడులు కూడా ఉంటాయి కుటుంబవాదులకు వ్యతిరేకంగా పోరాడుతున్నా : ప్రధాని మోదీ జమ్మూకాశ్మీర్ నుంచి తమిళనాడు దాకా కుటుంబ పార్టీలున్న చోట కుటుంబాలు బాగుపడ్డాయి. కుటుంబవాద పార్టీలు ప్రజాస్వామ్యానికి శత్రువులు పరివార వాదులకు చోరీ చేసేందుకు లైసెన్స్ ఉందా వాళ్లకు కుటుంబం ఫస్ట్... నాకు దేశం ఫస్ట్ కాంగ్రెస్ బయటివారికి ఎవరికీ అవకాశం ఇవ్వదు కుటుంబవాదులు సొంత ఖజానా నింపుకున్నారు. మోదీ దేశఖజానా నింపాడు నేను ఎవరిపైనా వ్యక్తిగత విమర్శలు చేయలేదు. కుటుంబవాదులు మోదీపైనే దాడి చేస్తున్నారు దేశంలో ప్రతి



తల్లి, సోదరి, యువకులు, పిల్లలందరూ మోదీ కుటుంబమే ఇందుకు అందరూ మోదీకా పరివార్ అని అంటున్నారు నేను మోదీ కుటుంబం అని తెలంగాణ ప్రజలంటున్నారు తెలంగాణప్రజల కలలు.. నా సంకల్పం ఈ పదేళ్లలో జరిగిన అభివృద్ధి దేశంలో గత 70 ఏళ్లలో జరగలేదు నేను గ్యారెంటీ వ్యక్తిని.. గ్యారెంటీ పూర్తి చేయడం నాకు తెలుసుఘె ఎస్సీ వర్గీకరణపై ఉన్నతస్థాయి కమిటీ వేశాం తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది ్నఇవాళ రెండోరోజు తెలంగాణ ప్రజలతో ఉండటం సంతోషం ్నసంగారెడ్డి నుంచి రూ. 7వేల కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నాం ్నఏవియేషన్ రంగంలో తెలంగాణకు లబ్ధి చేకూరుతోంది ్నపదేళ్లలో దేశంలో ఎయిర్‌పోర్టుల సంఖ్య రెట్టింపు అయింది ్నవికసిత్ భారత్ దిశగా మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది ్నదేశంలో తొలి ఏవియేషన్ సెంటర్‌ను బేగంపేటలో ఏర్పాటు చేశాం ్నఘట్‌కేసర్- లింగంపల్లి మధ్య ఎంఎంటీఎస్ ప్రారంభించాం పటాన్‌చెరులో ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించిన కార్యక్రమాలు జాతికి అంకితం చేసిన ప్రాజెక్టులు పారాదీప్ - హైదరాబాద్ గ్యాస్ పైప్ లైన్ 3,338 కోట్లు ఘట్ కేసర్ - లింగంపల్లి మధ్యన కొత్త %వీమీూ% రైలు ప్రారంభం తక్కువ చార్జీలకే హైదరాబాద్ ప్రయాణ సౌకర్యం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం కృషి చేస్తోంది ఘట్‌కేసర్-లింగంపల్లి మధ్య అందుబాటులోకి కొత్త ఎంఎంటీఎస్ ఉపాధి హామీ పథకం కింద రూ. 26,728 కోట్లు. రామగుండం ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల పవర్ ప్రాజెక్టు కోసం రూ. 10,998 కోట్లు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రూ. 10 వేల కోట్లు. సర్వశిక్షా అభియాన్ కింద రూ. 7,500 కోట్లు. గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం రూ. 7,200 కోట్లు రామగుండంలో యూరియా పరిశ్రమ కోసం రూ. 6,338 కోట్లు. ఎల్పీజీ సబ్సిడీ కింద రూ. 5,859 కోట్లు హెల్త్ మిషన్ కింద రూ. 5,550 కోట్లు. ప్రధానమంత్రి కేంద్రీయ విశ్వవిద్యా లయాల కోసం రూ. 4,500 కోట్లు ్నస్వచ్ఛ భారత్ కింద రూ. 3,745 కోట్లు.. ఈఎస్ఐ మెడికల్ కాలేజ్, హాస్పిటల్, ఎయిమ్స్.. ఇలా అనేక రకాలుగా తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం కృషి చేసింది. బీఆర్ఎస్ పార్టీ కేంద్రం తెలంగాణకు ఏం ఇవ్వడం లేదంటూ బురదజల్లుతోంది. కేసీఆర్ కుటుంబ పాలనతో తెలంగాణ సంపద దోచుకున్నారు.

## మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్:** మరో లోక్‌సభ అభ్యర్థిని బీఆర్ఎస్ ప్రకటించింది. మహబూబ్‌నగర్ లోక్‌సభ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి పేరును కేసీఆర్ ఖరారు చేశారు. ఇప్పటివరకు 5 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. నలుగురు అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను కేసీఆర్ ప్రకటించగా, అందులో ఇద్దరు సిట్టింగ్ ఎంపీలకు తిరిగి పోటీ చేసే అవకాశం కల్పించారు. నామా నాగేశ్వర్‌రావు ఖమ్మం నుంచి, మాలోత్ కవిత మహబూబాబాద్ (ఎస్టీ) స్థానాల నుంచి తిరిగి బరిలోకి దిగనున్నారు. ఇక కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి (ఎస్సీ) నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటీ చేస్తారు. కాగా, ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి దాదాపుగా కొత్తవారే బరిలోకి దిగే పరిస్థితి కనిపిస్తోంది. ఒకరిద్దరు సిట్టింగ్‌లు మినహా మిగతా చోట్ల మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, కొత్త నేతలు పోటీచేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. కొందరు సిట్టింగ్ ఎంపీలు పార్టీని వీడటం, మరికొందరు పోటీకి దూరంగా ఉండనుండటమే దీనికి కారణమని అంటున్నాయి. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు తొమ్మిది మంది సిట్టింగ్ ఎంపీలు ఉండగా.. అందులో ముగ్గురు పార్టీని వీడారు. దీంతోపాటు ఇప్పటికే అభ్యర్థిత్వం ఖరారైన చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి కారు గుర్తుపై పోటీచేసే విషయంలో పునరాలోచనలో పడినట్టు సమాచారం. ఈక్రమంలో పక్షం రోజులుగా ఆయన బీఆర్ఎస్ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారని తెలిసింది. ఇప్పటికే చేవెళ్ల నుంచి బీజేపీ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేరు ఖరారైన నేపథ్యంలో.. రంజిత్‌రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరవచ్చని లేదా బీఆర్ఎస్‌లోనే కొనసాగుతూ లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండవచ్చని ప్రచారం జరుగుతోంది.

## మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు హైకోర్టులో చుక్కెదురు



**హైదరాబాద్:** మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. తనకు ప్రాణ హాని ఉందని శ్రీనివాస్ గౌడ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తనకు 4o4 గన్‌మెన్లను కేటాయించాలని పిటిషన్‌లో కోరారు. శ్రీనివాస్‌గౌడ్ వేసిన పిటిషన్ మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టింది. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభ్యర్థనను హైకోర్టు నిరాకరించింది. ప్రతి ఒక్కరికి ఈ విధంగా కేటాయించడం సాధ్యం కాదని హైకోర్టు పేర్కొంది. శ్రీనివాస్ గౌడ్‌కు గన్‌మెన్లు అవసరమో? లేదో? తెలపాలని హైకోర్టు డీజీపీని ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలనీ హైకోర్టు డీజీపీని ఆదేశించింది. తదుపరి విచారణను హైకోర్టు.. మార్చి 19కి వాయిదా వేసింది.

# నా కుటుంబంలో ఎవరూ పోటీ చేయట్లేదు..

-మొదటి పేజి తరువాయి

రిఫరెండంగా పార్లమెంట్ ఎన్నికలకు వెళ్తామని చెప్పారు. 14కు పైగా ఎంపీ సీట్లు గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో పోటీ చేస్తే రాష్ట్ర గౌరవం పెరుగుతుందని చెప్పారు. కాళేశ్వరంపై ఫైనల్‌గా ఎన్డీఎస్ఏ చెప్పిందే రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోజుకు రెండున్నర కోట్ల ఇసుక ఆదాయం పెరిగిందని అన్నారు. జీఎస్టీ రూ.500 కోట్ల ఆదాయం పెరిగిందని చెప్పారు.ఎల్ఆర్ఎస్‌పై అధికారుల నివేదిక వచ్చాక స్పష్టత ఇస్తామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్‌పై ఇంటర్నల్ ఆడిట్ జరుగుతుందని.. రిపోర్టును బట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్యాక్స్ పేయర్స్‌కు రైతు బంధు ఎందుకు.. వ్యవసాయం చేసే వారికే రైతు బంధు కావాలని అన్నారు. రైతుబంధుపై తెలంగాణ అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అన్ని ప్రైవేటు యూనివర్సిటీలపై విచారణ జరుపుతామని చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్ రోజంతా ధర్నా చేయాలన్నారు. ప్రణీత్ రావు వ్యవహారంపై సమగ్ర విచారణ జరుగుతుందని తెలిపారు.జీవో 3 పై కోర్టు ఆదేశాలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.


ఆ విషయం.. సీఎం రేవంత్ రెడ్డినే అడగండి..

ప్రధాని నరేంద్ర మోదీని.. సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్న అని ఎందుకన్నారో.. వెళ్లి ఆయన్నే అడగండి అంటూ బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీని.. సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్న అన్నంత మాత్రాన కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి అయినట్లా? అంటూ ప్రశ్నించారు. పెద్దన్న అని రేవంత్ రెడ్డి అనడంపై విపక్షాలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని... అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అంశమని చెప్పారు. తెలంగాణలో ప్రధాని మోదీ సభలు సూపర్ సక్సెస్ అయ్యాయని కిషన్ రెడ్డి చెప్పారు. మ్యానిఫెస్టో కోసం రేపటి నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. ఆరు గ్యారంటీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర ఎలాంటి క్లారిటీ లేదని తెలిపారు. ఆ గ్యారెంటీలు కేవలం పేపర్‌కే పరిమితమయ్యాయని చెప్పారు. వెంటనే ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే 2లక్షల రుణమాఫీ, 4వేల పెన్షన్‌పై ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రజలతో కలసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే కార్యక్రమాన్ని మెదలుపెట్టనున్నట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**ప్రధాని మోదీకి సీఎం రేవంత్ అందించిన విజ్ఞప్తులు ఇవే...**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటించి తిరిగు పయనమయ్యారు. నిన్న, ఈరోజు ఆదిలాబాద్, సంగారెడ్డిలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణకు వచ్చిన మోదీకి సీఎం రేవంత్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. అలాగే నిన్న ఆదిలాబాద్ సభలో మోదీతో కలిసి సీఎం రేవంత్ వేదికను పంచుకున్నారు. ఇదిలా ఉండగా.. రెండు రోజుల తెలంగాణ పర్యటనకు విచ్చేసిన ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి పలు విజ్ఞప్తులు అందజేశారు.

1. ఎన్టీపీసీలో 4000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉంటే గత ప్రభుత్వం 1600 మెగావాట్లు మాత్రమే సాధించింది. మిగిలిన 2400 మెగావాట్ల ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలి. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని అనుమతులు ఇస్తాం.



2. హైదరాబాద్ మెట్రో విస్తరణ అభివృద్ధికి, మూసీ ప్రక్షాళన రివర్ ఫ్రంట్ అభివృద్ధికి సహకరించండి.
3. తుమ్మిడిహెట్టి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. భూసేకరణ, నీటి వాటాల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ప్రధాని జోక్యం చేసుకోవాలి.
4. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై అమ్రాబాద్ ఫారెస్ట్ ఏరియా మీదుగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సహకరించాలి. 2022-23లోనే కేంద్ర ప్రభుత్వం డీపీఆర్ తయారీకి రూ,3 కోట్లు మంజూరు చేసింది. రూ.7700 కోట్ల అంచనా ఖర్చయ్యే ఈ ప్రాజెక్టును మంజూరు చేయాలి. ఈ కారిడార్‌తో అటు శ్రీశైలం వెళ్లే యాత్రికులతో పాటు హైదరాబాద్ నుంచి ఏపీలోని ప్రకాశం జిల్లా వరకు 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. దక్షిణ తెలంగాణ వైపు రవాణ మార్గాలు విస్తరిస్తాయి.
5. రాష్ట్రంలో నూటికి నూరు శాతం ఇంటింటికీ నల్లా నీటిని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి. దాదాపు పది లక్షల కుటుంబాలకు ఇప్పటికీ నల్లా నీళ్లు అందటం లేదు. సమీపంలోని నీటి వనరుల ద్వారా గ్రామాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల జీవన్ మిషన్ నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.
6. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్య, పోలీస్ కమిషనరేట్ల సంఖ్యకు అనుగుణంగా ఐపీఎస్ క్యాడర్ రివ్యూ చేయాలి. కేంద్ర హోంశాఖ 2016లో తెలంగాణకు 76 ఐపీఎస్ కేడర్ పోస్టులను మంజూరు చేసింది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ, పెరిగిన జనాభాను బట్టి రాష్ట్రంలో పోలీసు అధికారుల అవసరం పెరిగింది. అత్యవసరంగా 29 పోస్టులను అదనంగా కేటాయించాల్సి ఉంది. ఐపీఎస్ క్యాడర్ రివ్యూను అత్యవసర అంశంగా పరిగణించాలి. వీలైనంత త్వరగా పోస్టులు మంజూరు చేయాలి.
7. హైదరాబాద్%--% రామగుండం, హైదరాబాద్%--%నాగ్?పూర్? రహదారిపై రక్షణ శాఖ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. వీటితో పాటు కారిడార్ల నిర్మాణానికి కంటోన్మెంట్ ఏరియాలో 178 ఎకరాలు, 10 టీఎంసీల కేశవపురం రిజర్వాయర్ నిర్మాణానికి పొన్నాల గ్రామ సమీపంలోని 1350 ఎకరాల మిలిటరీ డెయిరీ ఫామ్ ల్యాండ్స్ (తోఫెఖానా) రాష్ట్రానికి బదిలీ చేయాలి. లీజు గడువు ముగిసిన శామీర్? పేటలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ (1038 ఎకరాల) భూములను తిరిగి అప్పగించాలి.
8. ఐఐటీ, నల్సార్, సెంట్రల్ యూనివర్సిటీ తో పాటు ఎన్నో పేరొందిన పరిశోధన, ఉన్నత విద్యా సంస్థలు హైదరాబాద్‌లో ఉన్నాయి. అత్యున్నత విద్యా సంస్థలు అందరికీ అందుబాటులో ఉండాలని ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం నెలకొల్పాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. అందులో భాగంగా హైదరాబాద్లో ఐఐఎం (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్) నెలకొల్పాలి. అందుకు అవసరమైనంత స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుంది.
9. నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమం రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నాం. 5259 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. 2023%--%24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర వాటాగా రాష్ట్రానికి రావాల్సిన రూ.347.54 కోట్లను వెంటనే విడుదల చేయాలి.
10. భారత్ మాల పరియోజన జాతీయ రహదారుల అభివృద్ధిలో భాగంగా తెలంగాణకు ప్రయోజనంగా ఉండే ఎనిమిది ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. కల్వకుర్తి%--%కొల్లాపూర్, గౌరెల్లి%--%వలిగొండ, తొర్రూర్%--%నెహ్రూనగర్, నెహ్రూనగర్%--%కొత్తగూడెం, జగిత్యాల%--%కరీంగర్ ఫోర్ లేన్, జడ్చర్ల%--%మరికల్ ఫోర్ లేన్, మరికల్%--%డియసాగర్ నిలిచిపోయిన టెండర్ల ప్రక్రియకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలి.
11. తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం సహకారాన్ని కోరుతున్నాం. ఇప్పటికే ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ లో ప్రధాన పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. సెమీ కండక్టర్లు, డిస్ ప్లే మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో కొత్త శకానికి నాంది పలికేందుకు ఇండియా సెమీ కండకర్ల మిషన్లో భాగంగా కేంద్రం సాయం అందించాలి.

## బీఆర్ఎస్‌తో బీఎస్పీ పొత్తు

-మొదటి పేజి తరువాయి



నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోటీ చేయబోతున్నారనే ప్రచారం తెరపైకి వచ్చింది. మంగళవారం కేసీఆర్ అధ్యక్షతన మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంటరీ స్థాయి సమావేశం జరిగింది. అయితే.. మహబూబ్ నగర్ లోక్‌సభ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డి పేరును కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. కానీ, నాగర్ కర్నూల్ పార్లమెంటరీ స్థానం సమావేశం మాత్రం జరగలేదు. రెండ్రోజుల తర్వాత సమావేశం ఉంటుందని చివరి నిమిషంలో ప్రకటించడంతో.. అక్కడి కీలక నేతలు తెలంగాణ భవన్ నుంచి వెనుదిరగాల్సి వచ్చింది. దీంతో.. ప్రవీణ్‌కుమార్ పేరు పరిశీలన కోసమే ఈ మీటింగ్ వాయిదా పడి ఉండొచ్చన్న సంకేతాలు బలపడుతున్నాయి. ఇదిలా ఉంటే.. నాగర్ కర్నూల్ సిట్టింగ్ ఎంపీ రాములు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి.. బీజేపీలో చేరారు. ఇటీవల బీజేపీ ప్రకటించిన లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాలో రాములు తనయుడు భరత్‌కు నాగర్ కర్నూల్ సీటు కేటాయించింది కమలం పార్టీ. మరోవైపు కాంగ్రెస్ నుంచి ఈ స్థానానికి గట్టి పోటీనే ఉంది. అయితే.. సీనియర్ నేత మల్లు రవిని పార్టీ బరిలో నిలిపే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో డీఎస్పీ ప్రణీత్ కుమార్ సస్పెన్షన్

-మొదటి పేజి తరువాయి

ప్రణీత్ కుమార్ ప్రస్తుతం సిరిసిల్ల జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డీఎస్పీగా ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు అధికారులు గుర్తించారు. కంప్యూటర్లలోని 42 హార్డ్ డిస్కులను మార్చినట్లు, సీసీ కెమెరాలు ఆఫ్ చేసి హార్డ్ డిస్కులు ధ్వంసం చేయించినట్లుగా గుర్తించారు.

## ఆ విషయం.. సీఎం రేవంత్ రెడ్డినే అడగండి

-మొదటి పేజి తరువాయి



ప్రభుత్వం దగ్గర ఎలాంటి క్లారిటీ లేదని తెలిపారు. ఆ గ్యారెంటీలు కేవలం పేపర్‌కే పరిమితమయ్యాయని చెప్పారు. వెంటనే ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే 2లక్షల రుణమాఫీ, 4వేల పెన్షన్‌పై ప్రభుత్వం సమాధానం చెప్పాల న్నారు. ప్రజలతో కలసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే కార్యక్రమాన్ని మెదలుపెట్టనున్నట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## సంపాదకీయం

# మానవ సంబంధాలన్నీ ఆర్థికమేనా?

ఒకప్పుడు సమాజంలో ఎవరికైనా ఆపదవస్తే ఒకరికి ఒకరు తోడుగా ఉండేవారు. నేడు పరిస్థితులు మారిపోయాయి మనకెందుకులే అనుకునే సంస్కృతి సమాజంలో పెరిగిపోయింది. వ్యక్తి ఎంత సేపు ఆర్థిక సంబంధాలు కోసం మాత్రమే మానవ సంబంధాన్ని కొనసాగిస్తున్నారు.ప్రతిరోజు ఒకరితో మనం కలిసి ఉంటే మనకు వారు ఏ విధంగా ఉపయోగపడతారు అనే ఆలోచన సమాజంలో పెరిగిపోయింది. చివరికి కుటుంబ సభ్యుల అనుబంధాలు కూడా ఆర్థిక సంబంధాలుగా మారిపోవడం చాలా దురదృష్టం. ఈ పరిణామం మానవ సంబంధాలపై చాలా ప్రభావం చూపుతుంది. బంధువుల్లో ఒకరు చనిపోతే వారి చుట్టాలు సోషల్ మీడియాలో శ్రద్ధాంజలి ఘటించారు. ప్రత్యక్షంగా వారి ఇంటికి వెళ్ళి ఓదార్చిన సందర్భం లేదు కనీసం ఫోన్‌లోనైనా పలకరించలేదు. అన్నదమ్ముల్లో ఒకరి పుట్టినరోజు ఇంకొకరు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. దగ్గరి స్నేహితుల్లో ఒకరి ఇంట్లో పెండ్లి ఉంది పెండ్లి కార్డు వాట్సప్ గ్రూప్‌లో పెట్టారు. రోజు కలిసే వారే కాని భౌతికంగా ఆహ్వానించలే. ఒకే కాలనీలో ఉండే వారిలో ఒకరికి ఆపద వచ్చింది వెంటనే సోషల్ మీడియాలో పెట్టారు. కాని సహాయం చేయడంలో వెనుకంజ, ఇదేమిటంటే సోషల్ మీడియాలో పెడితే ఎవరో ఒకరు సహాయం చేస్తారు అంటారు. వారు మాత్రం చేయరట. మానవ సంబంధాలు, ఆప్యాయతలు, అనుబంధాలు ఇలా ఎందుకు మారాయి? ఒకే ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు పలకరింతలు మాని వాట్సాప్ సందేశాలు పంపుకోడం దేనికి సంకేతం? వీళ్ళందరితో మాట్లాడితే సోషల్ మీడియాలో పెట్టాం కదా అంతకన్నా ఏం చేస్తాం మరి అనడం ద్వారా మానవ సంబంధాలకి వారు ఇస్తున్న విలువేంటి? ఉమ్మడి కుటుంబాల్లో కుటుంబ సభ్యులందరూ కలిసి ఉండేవారు. ఆ కుటుంబంలో ఉండే పెద్దవారు కుటుంబ సభ్యులకు తెలియకుండానే వ్యక్తిత్వ వికాస బోధన చేసేవారు. వారి ప్రవర్తన చూసి పిల్లలు నేర్చుకునే వారు. భవిష్యత్తులో సమాజంలో ఏ విధంగా ఉంటే మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారో వారికి దిశనిర్దేశం చేసేవారు. నేటి ఆధునిక యుగంలో ఉమ్మడి కుటుంబాలు కనుమరుగయ్యాయి. న్యూక్లియర్ ఫ్యామిలీస్ ఏర్పడ్డాయి. ఈ కేంద్రక కుటుంబాలలో వ్యక్తిగత స్వార్థాలు పెరిగాయి. సమాజంలోని మిగతా కుటుంబాలతో సంబంధాలు, అనుబంధాలు తగ్గిపోయాయి. గతంలో కుటుంబ సభ్యులు, బంధువులు స్నేహితులు కలిసినప్పుడు మనస్ఫూర్తిగా వారి అనుభవాలను పంచుకుంటూ భవిష్యత్‌కి బాటలు వేసుకుంటూ ఆనందంగా, సంతోషంగా గడిపేవారు. నేడు పూర్తిగా పరిస్థితులు మారిపోయాయి. అందరూ కలిసినప్పుడు భౌతికంగా మాట్లాడుకోకుండా స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తూ విలువైన కాలాన్ని సోషల్ మీడియాలో దుర్వినియోగం చేస్తూ అనుబంధాలకు, ఆప్యాయతలకు దూరమవుతున్నారు. ఆధునిక ప్రపంచంలో మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారడానికి ప్రధాన కారణాలు తను మాత్రమే ఎదగాలని వ్యక్తిగత స్వార్థం, సామాజిక స్పృహ లోపించడం, సోషల్ మీడియా, ఉమ్మడి కుటుంబాలకు దూరంగా ఉండడం మొదలగునవి. ఆరోగ్యకరమైన వాతావరణంలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే సంభాషణల వల్ల వారిద్దరి మధ్య మానవ సంబంధాలు బలపడే అవకాశాలు ఉన్నాయి. సోషల్ మీడియా ప్రభావానికిలోనై ప్రజలు భౌతికంగా సంభాషించడం మానేసి చాలా రోజులైంది. వారి హావభావాలకు వేదికగా సోషల్ మీడియాను బాగా వాడుకుంటున్నారు. వారి సంతోషం, బాధలు సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, యూ ట్యూబ్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్, టెలిగ్రామ్, షేర్ చాట్ వంటి సోషల్ మీడియా సాధనాలలో ఎక్కువ సమయం గడుపుతూ భౌతికంగా వ్యక్తుల మధ్య ఉండే సంభాషణలు, ప్రేమ, అనురాగాలు, ఆప్యాయతలకు, అనుబంధాలకి దూరమవుతున్నారు. సామాజిక మాధ్యమాలలో ఉండే స్నేహితులే వారికి నిజమైన స్నేహితులుగా భావిస్తున్నారు. తద్వారా భౌతికంగా విద్యార్థి దశలో, ఉద్యోగంలోనూ సామాజిక జీవనంలో కూడా స్నేహితులకు దూరమవుతున్నారు. సామాజిక మాధ్యమంలో పోస్టులు పెడుతూ వాటిలో వచ్చే లైకులు, కామెంట్లను చూసి సంబరపడిపోతున్నారు. అవి రాకపోతే బాధపడుతున్నారు. మానసికంగా కుంగిపోతున్నారు. ప్రత్యక్ష అనుభూతులకు దూరమవుతున్నారు.సోషల్ మీడియాలో పెట్టే పోస్టుల్లో నిజాలు గోరంతయితే దాన్ని కొండంతగా చూపించే పద్ధతికి అలవాటుపడుతున్నారు. ఊహా లోకంలో విహారిస్తున్నారు. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు సోషల్ మీడియాలో చూపెడుతున్నారు. ఇది వ్యక్తి సమగ్ర అభివృద్ధికి,వి కాసానికి గొడ్డలి పెట్టులాంటిది. స్టేట్ ఆఫ్ మొబైల్ –2023 ప్రకారం భారతీయులు ప్రతిరోజు సగటున ఐదు గంటల పాటు స్మార్ట్ ఫోన్లు ఉపయోగిస్తూ ఆన్‌లైన్‌లో గడుపుతున్నారు. అత్యధికంగా స్మార్ట్ ఫోన్లను ఉపయోగిస్తున్న వారిలో ప్రపంచంలోనే ఎనిమిదవ స్థానంలో భారతీయులు ఉన్నారు. విలువైన కాలాన్ని సోషల్ మీడియాలో వృథా చేస్తూ గడిపేస్తున్నారు. భారతీయ జనాభాలో యాక్టివ్ సోషల్ మీడియా ఉపయోగిస్తున్న ప్రజలు 33.4%. వీరు దాదాపుగా 2.6 గంటలు ప్రతీ రోజు సోషల్ మీడియాలో గడుతున్నారు. ఇది గమనించిన రాజకీయ పార్టీలు రాబోయే ఎన్నికల్లో సోషల్ మీడియా వేదిక ద్వారానే అత్యధిక ప్రచారం చేయనున్నాయి. గతంలో జరిగిన ఎన్నికల్లో రాజకీయ పార్టీలు సోషల్ మీడియానే అధికంగా వాడాయి. ఎన్నికల టైంలో ప్రజలు ఇంకా ఎక్కువ కాలం సోషల్ మీడియాలో గడిపే అవకాశం ఉంది. ప్రజల అవసరాలను గమనించిన సోషల్ మీడియా కంపెనీల యజమానులు వారి కాసుల పంట పండించుకుంటున్నారు. కోట్లకు పడగెత్తుతున్నారు. ప్రజలు ఎక్కువ సమయం సోషల్ మీడియాలో గడపడానికి ప్రత్యేకంగా యాప్లు రూపొందిస్తూ వారిని ఆకర్షిస్తున్నారు. దీనికి సైకాలజిస్ట, మార్కెటింగ్ మేనేజర్ల సలహా సూచనలు తీసుకుంటున్నారు. కార్పొరేట్ కంపెనీలు సోషల్ మీడియా యజమానులు వారి ఎజెండాలను ప్రజలపై తెలియకుండానే రుద్దుతున్నారు. తద్వారా ప్రజలు రాజకీయ పార్టీల ప్రచారాలను నమ్మి మోసపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అదే సమయంలో సోషల్ మీడియా దుర్వినియోగం ద్వారా మానవ సంబంధాలు పూర్తిగా దెబ్బ తింటున్నాయి. బాల్యంలోనే విద్యార్థులకు నైతిక విలువలు, మానవ సంబంధాలు, ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన, వీటిని విద్యా విధానంలో చేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.విద్యార్థులను, యువకులను ధనార్జక యంత్రాలుగా కాక మానవీయత కలిగిన వారుగా, మంచిపౌరులుగా రూపొందించాల్సిన బాధ్యత సమాజం పైన ఉంది. చిన్నతనం నుంచి విద్యార్థులు సామాజిక స్పృహను, ఎదుటి వారికి సహాయపడే గుణాన్ని అలవాటు చేస్తే వారు పెద్దయ్యాక సమాజ సేవకులుగా ఎదిగే అవకాశం ఉంటుంది. మానవ సంబంధాలు ఆర్థిక అవసర సంబంధాలుగా కాక ప్రేమ, అనురాగ ఆప్యాయత అనుబంధాలుగా మారే అవకాశం ఉంటుంది.

# సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాత



రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు పిఠాపురం సంస్థానా న్ని పరిపాలించిన వారిలో చివరి వాడు. సాహిత్య చక్రవర్తి, కళా ప్రపూర్ణ, సాహిత్య పోషకులు, డాక్టర్ రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దర్ 1907–1948 పిఠాపురం సంస్థానా ధీదులుగా ప్రసిద్ధులు. ఆయన 1885, అక్టోబర్, 5 న మంగాయ మ్మ, రావు వేంకట మహీపతి గంగాధర రామారావు దంపతులకు జన్మించాడు. ఐదు సంవత్సరాల వయసు వచ్చే సమయానికి తండ్రి మరణించాడు. అప్పుడు గంగాధర రామారావు దత్తపుత్రుడు వారసు డు కాడని, రాజ్యాధికారం తనదే అని కోర్టుకు ఎక్కాడు. ఈ వ్యాజ్యం ఎక్కువ రోజులు నడిచి చివరకు విజయలక్ష్మి ఆయననే వరించింది. ఈ వ్యాజ్యం కోర్టులో ఉన్నంత కాలం, అనంతరం ఆయన మైనారి టీ తీరేవరకు ఈ సంస్థానం కోర్ట్ ఆఫ్ వార్డ్స్ అధీనంలో ఉంది. ఈ సమయంలో ఆయన మద్రాసు లోని న్యూయింగ్టన్ కళాశాలలో ఉండి విద్యాభ్యాసం చేశాడు. ఈ సమయంలోనే సంస్కృతం, తెలు గు, కన్నడం, తమిళం, ఆంగ్ల భాష లను నేర్చుకుని ఈ ఐదు భాషలలో ఉత్తమ గ్రంథాలను పఠించాడు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో కవిత్వం చెప్పగలిగే నేర్పును సంపా దించాడు. తర్వాత నూజివీడు సంస్థానాధిపతియైన రాజా వెంకట రంగయ్యప్పారావు ప్రథమ పుత్రిక అయిన ఆండాళమ్మను 1906, ఏప్రిల్ 2 న వివాహం చేసు కున్నాడు. వంశాచారమును బట్టి ఆండాళమ్మ అత్తింటికి వచ్చిన వెంటనే చిన్నమాంబా దేవిగా తన పేరును మార్చుకున్నది.

తర్వాత 1907, ఫిబ్రవరి 19 న పిఠాపురం సంస్థానపు సింహాసనాన్ని అధిష్టిం చాడు. 1948లో సంస్థానాలు, జమీందారీ వ్యవస్థ రద్దయ్యే వరకు ఇతడు పిఠాపురం మహారాజుగా వెలుగొందాడు. ఆయనకు చిన్న మాంబా దేవి ద్వారా మొదట 1910లో గంగాధర రామారావు అనే పుత్రుడు జన్మించాడు. తర్వాత వారికి సూర్యారావు అనే కుమారుడు, మంగయమ్మ, భావ యమ్మ, సీతాదేవి, కమలాదేవి అనే కుమార్తెలు కలిగారు. ఆయన కుమార్తె సీతాదేవి బరోడా సంస్థాన పు మహారాణి అయ్యింది. రాజా సూర్యారావు గారు 79 సంవత్స రాలు జీవించి 1964, మార్చి 6 వ తేదీన మరణించాడు. ఆయన తన తండ్రిచేత స్థాపించ బడిన పిఠాపురం హైస్కూలు, కాకినాడ కాలేజీలను అమితమైన ధనం వెచ్చించి అభివృద్ధి చేసి దక్షిణ ఆంధ్ర రాష్ట్రంలో అటువంటి విద్యాసంస్థలు మరొకటి లేదని పించాడు. కాకినాడ కాలేజీని ఫస్ట్ గ్రేడ్‌గా ఉద్ధరించి ఎన్నో భవనాలను కట్టించాడు. ఆ కాలేజీలో చదివే స్త్రీలకు, పేద విద్యార్థులకు ఉచితం గా చదువు చెప్పాడు. అంతే కాకుండా పట్టభద్రులై విదేశాలకు వెళ్లి, ఉన్నతవిద్య పొందగోరే వారికి సంపూర్ణ ధనసహాయం చేశాడు. పిఠాపురం హైస్కూలులో హరిజన విద్యార్థినీ విద్యార్థుల కోసం వసతి గృహాన్ని నెలకొల్పి దానికయ్యే వ్యయాన్ని అంతా తానే భరించా డు. వారికి ప్రైవేటు టీచర్లను కూడా ఏర్పరిచి అనేకమందిని వృద్ధిలోనికి తీసుకు వచ్చాడు. రాజమండ్రి లోని వీరేశలింగోన్నత పాఠశాల ఆయన పోషణతోనే నడిచింది.

రఘుపతి వేంకటరత్నం నాయుడు ప్రేరణతో కాకినాడలో బ్రహ్మసమాజ ప్రార్థనా మందిరాన్ని, అనాథ శరణాల యాన్ని ఏర్పాటు చేశాడు. రాణీ చిన్నమాంబాదేవి కోరికపై కాకినాడ లేడీస్ క్లబ్‌కు 40 ఎకరాల స్థలాన్ని ఇచ్చాడు. రాణీ ఆధ్వర్యంలో పిఠా పురంలో ఘోషా స్కూలును నడిపాడు. 1920 ప్రాంతములో విశ్వకవి రవీంద్రనాథ టాగూరు పిఠాపురం సందర్శించి నప్పుడు ఇతడు సుమారు లక్షరూపాయలు పారితోషికంగా ఇచ్చాడు. ప్రాచ్య, పాశ్చాత్య విద్యలను సమదృష్టితో గౌరవించి వాటి అభివృద్ధికై ఎంతో ధనాన్ని వెచ్చించాడు. ఆయన ఔదార్యము తోనే తెలుగు దేశము లోని ఆనాటి ప్రతి సాహిత్య సంస్థ అభివృద్ధిని చెందింది. ఆంధ్ర భాషాభివర్ధినీ సమాజము, విజ్ఞాన చంద్రికా మండలి, ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాలలకు విశేషమైన ధన సహాయం చేశాడు. జయంతి రామయ్య స్థాపించిన ఆంధ్ర సాహిత్య పరిషత్తును ప్రోత్సహించి సూర్యరాయాంధ్ర నిఘంటువు నిర్మాణానికి కారకుడైనాడు. అంతే కాకుండా ఎన్నో ప్రాచీన గ్రంథాలను పరిషత్తు ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి ముద్రించారు. ఆయన సాహిత్య ప్రపంచానికి చేసిన సేవ అంతా ఒక ఎత్తు, సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాణానికి, ప్రచురణకు పాటుపడటం ఒక ఎత్తు. 1911, మే 12 న జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సభలో జయంతి రామయ్య పంతులు నిఘంటు నిర్మాణానికి చేసిన ప్రతిపాదన విని, ఆ నిఘంటు నిర్మాణానికయ్యే మొత్తం వ్యయం భరించడానికి సంసిద్ధుడైనాడు. ఆ ప్రకటనకు సభలోని వారంతా ఆనంద పడ్డారు.

జయంతి రామయ్య ఆధ్వర్యంలో ప్రారంభమైన నిఘంటువుకు "శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు" అని నామకరణం చేశారు. ఈ నిఘంటు నిర్మాణానికి కాశీభట్ట సుబ్బయ్య శాస్త్రి, తంజనగరము తేవప్పెరు మాళ్ళయ్య, పురాణపండ మల్లయ్య శాస్త్రి, పేరి పాపయ్య శాస్త్రి, శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి, కూచి నరసింహం, చర్ల నారాయణ శాస్త్రి, పిశుపాటి చిదంబర శాస్త్రి, వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, దర్భా సర్వేశ్వర శాస్త్రి, పిశుపాటి విశ్వేశ్వర శాస్త్రి, ప్రయాగ వేంకటరామ శాస్త్రి, అమలాపురపు విశ్వేశ్వర శాస్త్రి, బులుసు వేంకటే శ్వర్లు, చిలుకూరి వీరభద్ర శాస్త్రి, దువ్వూరి సూర్యనారాయణ శాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి, చెఱుకుపల్లి అప్పారాయ శాస్త్రి, ఇంద్రగంటి సూర్య నారాయణ శాస్త్రి, చిలుకూరి విశ్వనాథ శాస్త్రి, ఆకుండి వేంకట శాస్త్రి, ఓలేటి సూర్యనారాయణ శాస్త్రి, పాలెపు వెంకటరత్నం, సామవేదం శ్రీరామమూర్తి శాస్త్రి, పన్నాల వేంకటాద్రిభట్ట శర్మ, దివాకర్ల వేంకటావధాని మొదలైన పండితులు పాటుపడ్డారు. పిఠాపుర సంస్థాన చరిత్రలో రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు కాలం స్వర్ణయుగంగా చెప్పుకోవచ్చు.

ఆయన సంస్థానం లో ఆస్థాన పండితులుగా శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రి (తర్కశాస్త్రం), తాతా సుబ్బరాయ శాస్త్రి (వ్యాకరణం), చిలుకూరి నారాయణ శాస్త్రి, వేదుల సూర్యనారాయణ శాస్త్రి, గుదిమెళ్ల వేంకట రంగాచార్యులు (విశిష్టాద్వైతము), వడలి లక్ష్మీనారాయణ శాస్త్రి (వేదం), దెందుకూరి నరసింహ శాస్త్రి (వేదాంతం), తుమురాడ సంగమేశ్వర శాస్త్రి (సంగీతం) మొదలైన దిగ్గంతులు ఉండేవారు. ఈ పండితుల సహకారంతో ఆయన ప్రతి యేటా పీఠికాపుర సంస్థాన విద్వత్పరీక్షల పేరుతో విజయ దశమి నవరాత్రి ఉత్సవాల సందర్భంలో శాస్త్ర పరీక్షలు నిర్వ హించి, ఉత్తీర్ణులైన వారిని కానుకల తో సత్కరించేవాడు. ప్రబంధ రచనలో కూడా పోటీలు నిర్వహించే వాడు. ఆనాటి సుప్రసిద్ధ పండితులు ఎందరో ఈ పరీక్షలలో బహూకృతులైనవారే. పానుగంటి లక్ష్మీనరసింహారావు, వేంకట రామకృష్ణ కవులు ఆయన ఆస్థాన కవులుగా ఉన్నారు. వీరు కాక చిలకమర్తి లక్ష్మీనరసింహం, కందుకూరి వీరేశలింగం, టేకుమళ్ళ అచ్యుత రావు, దేవగుప్తాపు భరద్వాజము, పెండ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రి, వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రి, శొంఠి భద్రాద్రి రామ శాస్త్రి, వేంకట పార్వతీశ కవులు, దాసరి లక్ష్మణకవి, వేదుల రామచంద్రకీర్తి, శ్రీరాం వీరబ్రహ్మకవి, మధునా పంతుల సత్యనారాయణ శాస్త్రి, కూచి నరసింహము, నడకు దుటి వీరరాజు మొదలైన ఎందరో కవులు ఆయన చేత సన్మాన సత్కారాలనుఅందు కున్నారు. 1929, జనవరి 29 న మద్రాసు గవర్నరు వెల్లింగ్‌టన్ ప్రభువు ఆయనకు మహారాజా అనే బిరుదును ఇచ్చి గౌరవించాడు. 1938, అక్టోబరు 1 వ తేదీన ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు గౌరవ డి.లిట్. పట్టాను ప్రదానం చేశారు. 1953లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించారు. రాజా సూర్యారావు గారు 79 సంవత్సరాలు జీవించి 1964, మార్చి 6 వ తేదీన మరణించాడు.

# హిందీ భాషకి మోటూరి సేవలు




మోటూరి సత్యనారాయణ హిందీ భాష ప్రచారానికి ఎనలేని సేవలు అందించిన విద్యావేత్త. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన భారత రాజ్యాంగ సభలో సభ్యులు. 1966 వరకు రాజ్యసభ (భారత ప్రభుత్వ ఎగువ సభ) లో నామినే టెడ్ సభ్యులు. భారత రాజ్యాంగం లో హిందీని అధికారిక భాషగా మార్చడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. రాజభాష కమిషన్ సభ్యులుగా, స్వాతంత్ర్య సమర యోధులుగా, రాజ్యసభ సభ్యులు గా, హిందీ వికాస సమితి స్థాపకులు గా, హిందీ ప్రచార సభ ప్రధాన కార్యదర్శిగా, బహుభాషా వేత్తగా బహుముఖ సేవలు అందించిన ప్రతిభా శాలి. భారత ప్రభుత్వ పద్మశ్రీ, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత. మోటూరి సత్యనారాయణ (ఫిబ్రవరి 2, 1902 – మార్చి 6, 1995) 1902, ఫిబ్రవరి 2 వ తేదీన కృష్ణా జిల్లా దొండపాడు గ్రామంలో పెద పిచ్చయ్య, రత్తమ్మ దంపతు లకు జన్మించారు. ప్రాథమిక విద్య అనంతరం తెలుగు, సంస్కృతం అభ్యసించారు. ఆంధ్ర జాతీయ కళాశాలలో ఉన్నతులైన గురువుల వద్ద శిక్షణ పొంది హిందీ బాగా అభ్యసించారు. తర్వాత ఇంగ్లీషు, తమిళం, కన్నడం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ మొద లైన భాషలు కూడా నేర్చుకున్నారు. ఆయనకు రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక, ఐతిహాసిక, వైజ్ఞానిక, సాంకేతిక విషయాలలో లోతుగా ప్రవేశం ఉండేది. అయన హిందీ ప్రచారంతో జీవితాన్ని ప్రారంభించి క్రమంగా సంఘటకులుగా, కార్య దర్శిగా, చివరకు 1938లో హిందీ ప్రచార సభకు ప్రధాన కార్యదర్శి అయి 1961 వరకు కొనసాగారు. ఆ సంస్థ ప్రథమ ప్రధాన కార్యదర్శి పండిత హరి హర శర్మకు కుడి భుజంగా ఉండి సహకరించారు. అయన దూరదృష్టి, అవగాహన వల్లనే ఈ సభ హిందీ సాహిత్య సమ్మేళనం, ప్రయాగవారి బంధనం నుండి విముక్తి పొంది 1927లో స్వతంత్ర సంస్థగా ఆవిర్భవించింది.

మోటూరి ప్రధాన కార్యదర్శిగా ఉన్నంతకాలం దక్షిణ భారత హిందీ ప్రచార సభ చరిత్రలో సువర్ణా క్షరాలతో లిఖింప దగినది. 1936లో ప్రచారసభకు 4 రాష్ట్రాలలో, 4 ప్రాంతీయ శాఖల నిర్మాణం అయన దూరదృష్టిని నిరూపిస్తుంది. మోటూరి సత్య నారాయణ... మహాత్మాగాంధీ, రాజేంద్ర ప్రసాద్ లకు అత్యంత విశ్వాస పాత్రులు. 1946లో జరిగిన సభ రజతోత్స వానికి బాపూజీ 12 రోజులు ఉండి సమావేశాలు జరిపించారు. ప్రతి దినం గాంధీ ప్రార్థనా సమావేశాలలో వేలాది మంది పాల్గొనేవారు. మద్రాసు కార్పొరేషన్ నుండి త్యాగరాయ నగరంలో సుమారు ఐదున్నర ఎకరాల భూమిని సంపాదించి అప్పటి అవసరాల కనుగుణంగా భవనాలను నిర్మిం చారు. ముద్రణాలయం, పుస్తక ప్రచురణ, పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆదాయం సమకూర్చారు. హిందీ ప్రచారాన్ని పెంపొందించ డానికి ప్రతి రాష్ట్రంలోను, కొన్ని జిల్లాలలోను, మండలాల వారీగా సంరక్షకులను ఏర్పాటుచేసి నూతన ప్రణాళికల ద్వారా దక్షిణ భారత మంతా మారుమూలల వరకు హిందీని వ్యాపింప జేశారు. మోటూరి నేతృత్వ కృషి ప్రజలలో హిందీ పట్ల ప్రేమ, గౌరవం పెంచింది. 1942 లో క్విట్ ఇండియా ఉద్యమం లో జైలు శిక్ష అనుభ వించారు. స్వాతంత్ర్య సమర యోధులుగా తామ్రపత్ర గ్రహీతలయ్యారు.

రాజకీయ రంగంలో కూడా విలువైన సేవలు అందించారు. భారత రాజ్యాంగ చట్టంలో 17వ భాగం రాజభాష అధ్యాయ నిర్మాణంలోను, దాని డ్రాఫ్టింగ్, రాజ్యాంగ సభలో నెగ్గించడంలో అయన కృషి, సహకారం ఎంతో ఉన్నాయి. రాష్ట్ర పతి ద్వారా 1954 నుండి 1966 వరకు వరుసగా రెండుసార్లు రాజ్య సభ సభ్యుడిగా నామినేట్ చేయ బడ్డారు. 1956లో రాజభాషా కమి షన్ కు సభ్యులుగా పని చేశారు. తెలుగు భాషా సమితి స్థాపక కార్యదర్శిగా "తెలుగు విజ్ఞాన సర్వస్వం" 16 భాగాలలో ప్రచురిం చారు. అదే విధంగా హిందీ వికాస సమితిని కూడా స్థాపించి హిందీలో "విశ్వవిజ్ఞాన సంహిత" పేరుతో హిందీ విజ్ఞాస సర్వస్వాలను ప్రచురింప చేశారు.ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆయనను కళాప్రపూర్ణతో గౌరవిస్తే, కొన్ని విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్ తో సన్మానించాయి. భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ (1958), పద్మభూషణ్ (1962) పురస్కారాల్ని ఇచ్చి గౌరవించింది. అయన సేవలను పురస్కరించు కుని హైదరాబాదులో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన 1957లో పెద్ద ఎత్తున అభినందన సభ జరిపి అభినందన గ్రంథం సమర్పించారు. ఆయన 1995 సంవత్సరం మార్చి 6 వ తేదీన పరమపదించారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో – వాస్తవం పక్కా..



# స్థానిక వార్తలు

## అక్రమ ఇసుక తరలిస్తున్న బొలెరో వాహనం పట్టివేత



**వాస్తవ నేస్తం,కోటగిరి:** పోతంగల్ మంజీరా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న బొలెరో వాహనాన్ని మంగళవారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. మంగళవారం పోతంగల్ నుండి స్థానిక అవసరాల కోసం ట్రాక్టర్లతో ఇసుక తరలించేందుకు తహసీల్దార్ అనుమతులు ఇచ్చారు. మంజీరా నది వద్ద డ్యూటీలో ఉన్న రెవెన్యూ సిబ్బంది ఓ బొలెరో వాహనంలో అక్రమ ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నారు. బొలెరో వాహనాలకు ఎలాంటి పర్మిషన్ లేకపోయినా పట్టపగలే అధికారుల కళ్ళు కప్పి అక్రమ ఇసుక తరలిస్తున్నట్టు తెలుసుకున్న అధికారులు బొలెరో వాహనాన్ని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుని రూ.5 వేలు ఫైన్ వేసినట్టు తాహసిల్దార్ తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీఐ మధు




**వాస్తవ నేస్తం,బోనకల్:** మండల కేంద్రంలోని బోనకల్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం మధిర సీఐ మధు సాధారణ తనిఖీల్లో భాగంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన రికార్డులను తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. మండలంలో గల 22 గ్రామాల యొక్క భౌగోళిక స్థితిగతులను అడిగి తెలుసుకుని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్సై కడగండ్ల మధుబాబుకు సూచించారు. మండలంలో ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు లేకుండా ఇసుక,మట్టి అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.100 డయల్ కేసుల్లో తక్షణమే స్పందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో యువత చెడు వ్యసనాలకు బానిసవ్వకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మండల కేంద్రంలో ప్రధాన కూడళ్లు,గ్రామాల్లో సీసీ కెమెరాలు నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**వాస్తవ నేస్తం,అనంతగిరి:** మండలంలోని పాలవరం తండాలో విషాదం చోటుచేసుకుంది. భూక్యా అంజలి (24) అనే మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భూక్యా అంజలి రవి వివాహం 2015 జరిగింది. అంజలి భర్త అయినా రవి కారు డ్రైవింగ్ గా జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో భార్య అంజలి డ్రైవర్ గా మానేసి వేరే వ్యాపారం చేసుకుందామని కోరగా భర్త రవి మళ్ళీ డ్రైవర్ గా వెళ్లడంతో మనస్థాపానికి గురై అంజలి పురుగుల మందు తాగి అపస్మరక స్థితిలోకి వెళ్ళగా, హుటాహుటిన ఖమ్మం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. ఈ యొక్క విషయంపై మృతురాలి తల్లి కౌసల్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## డీసీసీ అధ్యక్ష పదవి కోసం వినతిపత్రం అందజేత



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** డీసీసీ అధ్యక్ష పదవి కోసం తన పేరును పరిశీలించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షాదుల్లా,బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేంద్రర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. పార్టీలో కష్టపడిన వారికి పదవులు ఇవ్వాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేంద్రర్ ను శాలువాతు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా నంబూరు మధు పుట్టినరోజు వేడుకలు

**ప్రజాసేవకే నా జీవితం అంకితం: నంబూరు మధు**



**వాస్తవ నేస్తం,వైరా:** లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన విడిజి– నంబూరు మధుసూదన రావు పుట్టినరోజు వేడుకలు స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. నంబూరు మధు మాట్లాడుతూ.. సేవా మార్గంలోని తృప్తి ఉందని ప్రజాసేవకే నా జీవితం అంకితం అని ఉన్నారు. సేవా కార్యక్రమాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాన అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా గవర్నర్ శివప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా నంబూరి మధు చేసే సేవలు మరువలేనివని వైరా క్లబ్ కు, జిల్లాకు అన్ని రకాలుగా ఆర్థికంగా సహకరం అందిస్తున్న మధును అభినందించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఘాట్ అంబాసిడర్ డాక్టర్ కాప మురళీకృష్ణ మాట్లాడుతూ.. గత ఎనిమిది నెలలుగా లయన్స్ క్లబ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో విభిన్నమైన సేవా కార్యక్రమాలు చేస్తున్నారని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని నంబూరు మధు ఎంతో కష్టపడి నేడు ఉన్నత స్థానంలో ఉన్నారని భవిష్యత్తులో కూడా వారికి మంచి జరగాలని ఆయన అన్నారు. జిల్లాకు మరిన్ని సేవలు అందించాలని అన్నారు. అనంతరం నంబూరు మధు పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. బీటెక్ విద్యార్థిని బాణాల ఉమా కు లాప్టాప్ ను, నిరుపేద మహిళ గజ్జల సావిత్రి కి కుట్టు మిషన్ ను క్యాన్సర్ తో బాధపడుతున్న పేషెంట్ కు పంపిణీ చేశారు. చిరు వ్యాపారం చేసుకుంటున్న మహిళకు లయన్స్ గొడుగును అందించారు. కేక్ కటింగ్ చేసి లయన్స్ క్లబ్ సభ్యులందరూ దంపతులను ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు జి యమ్ టీ కో ఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు చింత నిప్పు వెంకటయ్య చింతోజు నాగేశ్వరరావు గజ్జల కృష్ణమూర్తి, నూకల శ్రీనివాసరావు, నంబూరు శ్రీనివాసరావు రీజియన్ త్రి మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత రీజియన్ సెక్రటరీ వై బుచ్చి రామారావు ఏపూరి రాజారావు నాళ్ళ నాగేశ్వరరావు, మరికంటి రాంగో పాల్, మిట్టపల్లి రమణ జి.రామకృష్ణ శీలం పిచ్చిరెడ్డి, మిట్టపల్లి నాగి,కట్ల సురేష్, పితాని సత్యనారాయణ, తాడి కొండరాము, పులి కృష్ణార్జున రావ్, కొల్లా రాంబాబు,మిట్టపల్లి సత్యం బాబు, గజ్జల మణి, గద్దె నీరజ నంబూరు విజయ రాణి సీత కన్యదారి హనుమాయమ్మ ,కాటేపల్లి రామకృష్ణ, దావులూరి నాగేశ్వరరావు వనమా చిన్ని, ఐలూరి మోహన్ రెడ్డి, బండారు పల్లి రవి రాయపూడి వెంకటేష్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ జనరల్ బాడీ సమావేశం

**మానసిక వికలాంగునికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేత**



**వాస్తవ నేస్తం,వైరా:** లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశము నిర్వహించారు. 8 నెలల కాలంలో చేసిన సేవా కార్యక్రమాల ను ఆయన వివరించారు. 8 నెలల కాలంలో 6 ల్యాప్టాప్ లు 40 కుట్టు మిషన్లు లక్ష రూపాయలకు పైగా విద్యార్థులకు ఆర్థిక సాయం సభ్యుల పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకలకు నిత్యాఅవసర సరుకుల పంపిణీ చిరు వ్యాపారులకు 20 లయన్స్ గొడుగులు ఒక పది నాలుగు చక్రాల బండ్లు వృద్ధాశ్రమలు వృద్ధులకు అనాధలకు విశేష సేవలు అందించామని డాక్టర్ కాపామురళి కృష్ణ నంబూరు మధు ఆర్థిక సహాయంతో నిరుపేదలకు సహాయం అందించామని క్లబ్ సభ్యుల ప్రోత్సాహంతో వారి ఆర్థిక సహాయంతో పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని పెనుగొండ ఉపేందర్ తెలిపారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ సిహెచ్.వి .శివప్రసాద్ పాల్గొని గత ఎనిమిది నెలలుగా 317 సేవా కార్యక్రమాలు చేయడం ఆనందదాయకమని క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడినారు. జిల్లాలో ఉన్న క్లబ్బులలో రూరల్ క్లబ్ గా జిల్లా స్థాయిలో మల్టిపుల్లో అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేకమైన గుర్తింపును లయన్స్ క్లబ్ వైరా ముందంజలో ఉందని ఆయన తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో బస్వాపురానికి చెందిన నిరుపేద వికలాంగుడు సాయి ఫణీంద్ర ఆకస్మికంగా వచ్చిన మానసిక వికలాంగత్వంతో ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం క్లబ్బు సభ్యుల యొక్క సహకారంతో 25 వేల రూపాయలు సమీకరించి జిల్లా గవర్నర్ చేతుల మీదుగా అందజేశారు జనరల్ బాడీ సమావేశంలో. 2 నంబూరు మధు మాట్లాడుతూ భవిష్యత్తులో పర్మినెంట్ ప్రాజెక్టు చేసే విధంగా అందరం కృషి చేయాలని క్లబ్ యొక్క ఉన్నతికి ప్రతి ఒక్కరు సహకరిస్తున్నారని పేర్కొన్నారు.ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పని చేసిన అధ్యక్షులందరూ క్లబ్ ను ఉన్నత స్థానంలో నిలిపే విధంగా కృషి చేశారని ఆయన తెలిపారు . జనరల్ బాడీ సమావేశం లో,70 మంది క్లబ్ సభ్యులుతో పాటుగా లయన్స్ క్లబ్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, ఆర్డినేటర్ యు.శ్యాం బాబు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, చింత నిప్పు వెంకటయ్య, చింతోజు నాగేశ్వరరావు నూకల శ్రీనివాసరావు మాది నేని సునీత మిట్టపల్లి సత్యం బాబు లయన్స్ జిల్లా కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సత్య సాయి గోశాల ప్రారంభం



**వాస్తవ నేస్తం,వైరా:** పట్టణంలోని శాస్త్రానగర్ లి సత్యసాయి వేద పాఠశాల సమీపంలోని నూతనంగా నిర్మాణం చేపట్టిన సత్య సాయి గోశాలను పుట్టపర్తి సత్య సాయి సేవ ట్రస్ట్ చైర్మన్ ఆర్.జె రత్నాకర్ ట్రస్టు సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యసాయి వేద పాఠశాలలో సత్యసాయి మందిరంలో ట్రస్ట్ చైర్మన్ రత్నాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోశాలను ప్రారంభించి గోవులకు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోవులను పూజించటం సకల దేవతల స్వరూపం అని అన్నారు ప్రతి ఒక్కరూ భక్తి భావంతో పూజించాలని కోరారు సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించటం తమ లక్ష్యమని అన్నారు గోవును పూజిస్తే 30 కోట్ల మంది దేవతలకు పూజించి నట్లేనని అన్నారు హైదరాబాదుకు చెందిన సత్యసాయి భక్తులు ఎన్ఆర్ఐ గోకుల వేద మూర్తి కస్తూరి దంపతులు10 లక్షల విరాళంతో గోశాలను నిర్మాణం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా దాతలను సన్మానించారు గోశాల ప్రారంభానికి వచ్చిన చైర్మన్ రత్నాకర్ కు సత్యసాయి భక్తులు ఘన స్వాగతం పలికారు సత్యసాయి నేషనల్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు. వెంకట్రావు సత్యసాయి సభ్యులు వేదమూర్తి ఎన్నారై బులుసు సాంబమూర్తి వంగవీటి భాస్కరరావు కుతుంబాకు సుభాష్ సత్యసాయి సేవా సమితి సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు సభ్యులు అచ్యుత్ శేష సత్య కుమార్ ఉపేందర్ రావు చింతనపు వెంకటయ్య చింతోజు నాగేశ్వరరావు ఏపూరి రాజారావు మిట్టపల్లి రమణ నాళ్ల నాగేశ్వరరావు మాదినేని నాగ రాణి కన్యదారి హనుమా యమ్మ చింతోజు సీత పలువురు సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పక్షుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత


**పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేష్**

**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** పక్షుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు ప్రకృతితో స్నేహం పక్షులకు సహాయం అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పశువుల రక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేడి పెరుగుతున్న దృశ్య పక్షుల యొక్క దాహార్తిని తీర్చడం కోసం తమ పరిసర ప్రాంతాల్లో నీటి కుండలని ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులందరూ తమ ఇంటి పరిస రాల్లో బడ్ ఫీడర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్థానిక వార్తలు

## ముస్సిపల్ ఛైర్మన్ సన్మానించిన వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** నూతనంగా ఎన్నుకోబడిన సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ ను సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ జడ్పీటిసి మల్లికార్జున్ పాటిల్, జిల్లా గౌరవ అధ్యక్షులు శివచంద్ర కుమార్ పాటిల్, జిల్లా అధ్యక్షులు ప్రసాద్ మధు శేఖర్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిశెట్టి జయప్రకాష్, జిల్లా సమాజ్ పెద్దలు బసవరాజ్ అడ్వకేట్, సులగంటి సిద్దేశ్వర, కంది మాజీ సర్పంచ్ బుగ్గనగారి వీరేశం,జిల్లా ఉపాధ్యక్షులు గందిగా రాజు, శివరాజ్, యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్, ప్రవీణ్ కుమార్, అనిల్ కుమార్, వైద్యనాథ్, మీడియా కోఆర్డినేటర్ నవీన్ రామోజీ, జంగమ సమాజం జిల్లా నాయకులు రాచాన్న స్వామి, సతీష్ కుమార్, కిరణ్ కుమార్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ దెబ్బకు దిగొచ్చిన గూగుల్

**న్యూఢిల్లీ :** ఓ మెగా ప్రొడ్యూసర్ కు సంబంధించిన ఓటీటీ ని ప్లే స్టోర్ నుంచి గూగుల్ తొలగించిందని.. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఆ మెగా ప్రొడ్యూసర్ తల పట్టుకున్నాడని.. అంతేకాదు ఆ ఓటీటీ సంస్థ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. సాంకేతిక కారణాలవల్ల ఇబ్బంది కలుగుతోందని, ఇందుకు చింతిస్తున్నామని సబ్ స్క్రైబర్లతో వాపోయింది. త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని ప్రకటించింది. పేరుకైతే అలా ప్రకటించింది కానీ ఆ సమస్యకు పరిష్కారం తన చేతిలో లేదని కూడా ఆ సంస్థకు తెలుసు. కానీ అలా చెప్పక తప్పదు..వాస్తవానికి సదరు మెగా ప్రొడ్యూసర్ అప్పటికే మరికొన్ని సంస్థలతో కలిసి గూగుల్ పై సుప్రీంకోర్టులో పోరాడుతున్నాడు. ఆ కేసు తీర్పు రాకముందే గూగుల్ ఆ యాప్స్ ను ప్లే స్టోర్ నుంచి తొలగించింది. సర్వీసు రుసుము చెల్లిస్తేనే ప్లే స్టోర్ లో ఉంచుతామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గూగుల్ వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీయ స్టార్టప్ కంపెనీల యాప్ లను తొలగించడం పట్ల తీవ్రంగా మండిపడ్డారు. ఈ చర్యను తాము ఎట్టి పరిస్థితుల్లో సానుకూలంగా స్వీకరించలేమని అన్నారు. ప్రధాని అలా ప్రకటించిన వెంటనే కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు."ఆర్థిక వ్యవస్థలో స్టార్టప్ రంగం మాకు అత్యంత కీలకం. వాటి భవితవ్యాన్ని ఒక సాంకేతిక సంస్థ చేతికి వదిలిపెట్టలేం. అవసరమైతే స్టార్టప్ లకు అండగా నిలుస్తామని" ప్రకటించడంతో ఆ మెగా ప్రొడ్యూసర్ ప్రాణం లేచి వచ్చినట్టయింది. ఎందుకంటే ఆయన కోవిడ్ కంటే ముందు ఏర్పాటుచేసిన ఓటీటీ సంస్థ నష్టాల్లో ఉంది. దానిని అమ్మాలని ఈ మధ్య ఆయన తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. కాకపోతే బేరం కుదరడం లేదు. అందువల్లే ఆ ప్రక్రియ ఆగిపోతోంది.మరోవైపు గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్స్ ను తొలగించిన నేపథ్యంలో సోమవారం ఆ కంపెనీ ప్రతినిధులతో కేంద్రం చర్చలు నిర్వహిస్తోంది. ప్రస్తుతం సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతోంది. కాగా ఇటీవల గూగుల్ సంస్థ పది యాప్ లను ప్లే స్టోర్ నుంచి తొలగించింది. ముస్లిం మాట్రిమోనీ, ఇన్ఫో ఎడ్జ్ కు చెందిన జీవన్ సాథి, క్రిస్టియన్ మాట్రిమోనీ, భారత్ మాట్రిమోనీ, నౌకరి, నౌకరి రిక్రూటర్, నౌకరీ గల్ఫ్, శిక్ష యాప్, 99 ఎకర్స్, ఆహా వంటి వాటిని తొలగించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హెచ్చరికలతో మళ్లీ వాటిని గూగుల్ ప్లే స్టోర్లో పునరుద్ధరించింది. అయితే గూగుల్ సర్వీస్ రుసుములు వసూలు చేయడాన్ని మ్యాట్రిమోనీ డాట్ కాం, ఇన్ఫో ఎడ్జ్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్, ఆహా వంటి సంస్థలు సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. ప్రస్తుతం ఈ కేసు కు సంబంధించి త్వరలో విచారణ జరగనుంది. కాగా, ఇప్పటికే గూగుల్ ప్రకటనల ఆదాయంలో వివక్ష చూపుతోందని మధ్య ప్రాచ్య దేశాలకు చెందిన కొన్ని మీడియా సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఆ సంస్థలు అక్కడి కోర్టును ఆశ్రయించగా.. గూగుల్ సంస్థకు భారీగా జరిమానా విధించిందనే వార్తలు వినిపిస్తున్నాయి.

## ఎదురు కాల్పుల్లో పోలీసు, మావోయిస్టు మృతి

**బీజాపూర్ :** ఆంధ్రా-ఛత్తీస్గఢ్ సరిహద్దుల్లో కాంకేరి జిల్లా చోటేబైథియా పోలీస్టేషన్ పరిధిలోని హిదూర్ అడవుల్లో పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందాడు.మృతున్ని గుర్తించాల్సి ఉందని కాంకేర్ జిల్లా ఎస్పీ కళ్యాణ్ ఇలేసియా తెలిపారు. హిదూర్ అటవీప్రాంతంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారం మేరకు డీఆర్జీ, బీఎస్ ఎఫ్, బలగాలు భారీ ఎత్తున గాలింపు చర్యలు నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ సంఘటనలో ఒక మావోయిస్టు, ఒక పోలీసుకానిస్టేబుల్ మృతి చెందారు. కాల్పులు ముగిసిన అనంతరం సంఘటనస్థలాన్ని పోలీసులు గాలించగా ఒక ఏకే 47 తో బాటు భారీ మొత్తంలో మావోయిస్టు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు.

## ఓటుకు నోటు కేసులో రేవంత్‌కు ఇబ్బందులు

**హైదరాబాద్ :** మనదేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడైనా సరే లంచాలు తీసుకోవడమనేది నేరం. కానీ వాటిని తీసుకోకుండా కొందరు ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయలేరు. అలాంటివారిని పట్టుకునేందుకు ఏసీబీ లాంటి వ్యవస్థలున్నాయి. మరి లంచాలు తీసుకునే రాజకీయ నాయకులను పట్టుకునేందుకు ఎలాంటి వ్యవస్థలూ మన దేశంలో లేవు. అందుకే రాజకీయ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటారు. అడ్డగోలుగా సంపాదిస్తుంటారు. వ్యవస్థలను తమ చేతుల్లో పెట్టుకుంటారు. ఈ నేపథ్యంలో ఎంపీ, ఎమ్మెల్యేలకు లంచం కేసులో రాజ్యాంగ రక్షణ కల్పించలేమని సుప్రీంకోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. వాస్తవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటుకు నోటు వ్యవహారం, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణంలో ఎదుర్కొంటున్నది కూడా అలాంటి కేసే. ఆమధ్య పార్లమెంట్లో ప్రశ్నలు అడిగినందుకు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ ఎదుర్కొన్న ఆరోపణలు కూడా అలాంటివే. సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించడంతో ఒకరకంగా రేవంత్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడుకు షాక్ తగిలినట్టయింది.సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వై చంద్ర చూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం సోమవారం ఎంపీ, ఎమ్మెల్యేల లంచం కేసులో కీలక తీర్పు ప్రకటించింది. దివంగత ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కేసులో ఇమ్యూ నిటీ కల్పిస్తూ గతంలో మెజారిటీ న్యాయవాదులు తీర్పు ఇచ్చారు. అయితే తీర్పును చంద్ర చూడ్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం కొట్టేసింది."శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నికవుతారు. అలాంటివారు ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలవాలి.

# బయటపడుతున్న గొర్రెల బాగోతాలు



**మహబూబ్‌నగర్ :** గొర్రెల స్కీమ్ పారదర్శకంగా గొర్రెలని పంపిణీ చెయ్యాలని, ఎక్కడ బ్రోకర్లకు తావులేకుండా గొర్ల కాపర్లకు గొర్రెలు ఇవ్వాలని ఉద్దేశంతో స్కీమ్ మొదలైన విషయం తెలిసిందే.గొర్రెల పంపిణీ కేసులో మరో కుంభ కోణం బయటపడింది. లోలోన కంపెనీ బాగోతాలు బట్టబయలయ్యాయి. లోలోన కంపెనీ ప్రభుత్వ స్కీముకే గండి కొట్టేలా బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. స్కీములో యూనిట్ కాస్ట్ పెంచకుండా ఎంట్రీ ఇచ్చింది లోలోన కంపెనీ. రూ.20 వేలు ఆఫర్ అని, లాభం పొందవచ్చని లోలోన ఆఫర్స్ ఇచ్చిందిబోగస్ కంపెనీ లోలోన బ్రోచర్స్ బయటకు వచ్చాయి. ఎలాంటి మార్గదర్శకాలు, గ్రౌండ్ రిపోర్టు లేకుండా ఇష్టానురీతిలో స్కీమ్ యూనిట్ కాస్ట్ పెంచింది. కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు మోహినుద్దీన్, ఇక్రముద్దీన్. లోలోన ఎండీ మోహినుద్దీన్ 7 బోగస్ కంపెనీలను మెయింటైన్ చేస్తున్నారు.లోలోన బ్రోకర్ కంపెనీ అని తెలిసే రైతులకు గొర్రెలను పంపిణీ చేశారు వెటర్నరీ అధికారులు. లోలోనతో కుమ్మక్కై స్కీమును స్కాముగా మార్చారు వెటర్నరీ శాఖలోని ఉన్నతాధికారి ఒకరు. లోలోన కంపనీ ప్రతినిధులు అడ్రెస్ లేకుండా పరారయ్యారు. గత ప్రభుత్వ పెద్దల హస్తంతోనే లోలోన కంపెనీ గొర్రెలు కొనిస్తామంటూ ఎంట్రీ ఇచ్చారు.గొర్రెల పంపిణిలోనే నాణ్యత ప్రమాణాలు పాటించలేదు. గొర్రెల స్కీమ్ పారదర్శకంగా గొర్రెలని పంపిణీ చెయ్యాలని, ఎక్కడ బ్రోకర్లకు తావులేకుండా గొర్ల కాపర్లకు గోర్రెలు ఇవ్వాలని ఉద్దేశంతో స్కీమ్ మొదలైన విషయం తెలిసిందే. ఏసీబీ లోలోన కార్యకలాపాలపై దృష్టి సారిస్తే అసలు బండారం బయటపడుతుంది. గొర్రెల కొనుగోలులో బ్రోకర్లకు వెటర్నరీ వైద్యులు ఎలా ఎంట్రీని ఇచ్చారో తెలియాల్సి ఉంది.గత ప్రభుత్వ పెద్దలైన ఇద్దరు మంత్రులతో మోహినుద్దీన్ నేరుగా సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. వెటర్నరీ ఉన్నతాధికారి సూచనలతోనే రాష్ట్రవ్యాప్తంగా లోలోన కంపెని బ్రోకర్లతోనే గొర్రెలు కొనుగోలు చేశా వెటర్నరీ వైద్యులు. గొర్లకోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి తిండి, తిప్పలు లేక ఇబ్బందులు పడి గతిలేని స్థితిలో లోలోన బ్రోకర్ కంపెనీ ఇచ్చిన నాణ్యత లేని గొర్లను తెచ్చుకున్నారు గొర్లకాపర్లు.రైతులకు మెడికల్, లజిస్టిక్స్ ఇవ్వడంలోనూ భారీ కొత పడింది. రూ.100 కోట్లకు పైగా స్కామ్ జరిగిందంటూ ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటివరకు రంగారెడ్డి రైతులకు కొనిచ్చిన గొర్ల విషయంలో వాటిని అమ్మిన రైతులకు అందాల్సిన డబ్బులను బినామీలకు పంపారు వెటర్నరీ అధికారులు. బినామీల ఖాతాల్లోకి మళ్లింపు విషయంలోనూ దర్యాప్తు చేస్తోంది ఏసీబీ. గొర్రెల స్కీమును స్కాముగా మార్చిన డేటాను లోలోన వ్యవహారాలను బయటపెడితే అసలు తతంగం బయటపడే అవకాశం ఉంది.

# రేవంతు... ఇలా మాటలు మార్చేస్తారా



**పాలమూరు :** నరం లేని నాలుక ఎన్నైనా మాట్లాడుతుందట.. మరీ ముఖ్యంగా రాజకీయ నాయకుల నాలుక ఇంకా ఎక్కువ మాట్లాడుతుంది కాబోలు. ఎందుకంటే వేదిక తగ్గట్టుగా వారి ప్రసంగం ఉంటుంది. అవసరానికి తగ్గట్టుగా వారి మాట ఉంటుంది. అందుకే స్మశాన ముందు ముగ్గు.. రాజకీయ నాయకులకు సిగ్గు ఉండవని ఓ సినీ రచయిత రాశాడు.పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపన నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం తెలంగాణ రాష్ట్రానికి వచ్చారు. ప్రస్తుతం ఆయన ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు కేసీఆర్ అధికారికంగా స్వాగతం పలకలేదు. బిజెపికి, భారత రాష్ట్ర సమితికి టర్మ్స్ బాగున్నప్పుడు ఆయన మోడీకి వెల్కమ్ చేసేవారు. కానీ ఎప్పుడైతే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి తన కూతురు కవితను ఓడించాడో, అప్పటినుంచి కెసిఆర్ బిజెపి మీద యుద్ధం ప్రకటించారు. అప్పటినుంచి తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల దాకా అదే తీరు ప్రదర్శించారు.. నరేంద్ర మోడీ వస్తే స్వాగతం పలకక పోవడం, నల్ల బెలూన్లు ఎగరవేయడం, సోషల్ మీడియాలో ప్రచారం చేయడం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించడం వంటి చర్యలకు పాల్పడ్డారు. అధికారం కోల్పోయిన తర్వాత ప్రస్తుతం వ్యవసాయ క్షేత్రానికి పరిమితమయ్యారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహార శైలికి భిన్నంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.ఆదిలాబాద్ పర్యటనకు వచ్చిన నరేంద్ర మోడీకి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. స్వాగతం ఉపన్యాసం కూడా చేశారు. నరేంద్ర మోడీని ఆకాశానికి ఎత్తేశారు. హైదరాబాద్ పై మీ చల్లని చూపు ఉండాలని కోరారు. తెలంగాణకు కేటాయింపుల విషయంలో అన్యాయం చేయవద్దని విన్నవించారు. మీ దయ ఉంటేనే తెలంగాణ గుజరాత్ రాష్ట్రం లాగా అభివృద్ధి సాధిస్తుందని ప్రకటించారు. అయితే ఇదే రేవంత్ రెడ్డి కొద్ది రోజుల క్రితం మోడీ ప్రభుత్వ పనితీరును విమర్శించారు. "గుజరాత్ మోడల్ అంటే ఊర్లను తగలబెట్టడమా?, గుజరాత్ మోడల్ అంటే కంపెనీలను తరలించకపోవడమా?, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదు..ఇదా మీ మోడల్" అంటూ రేవంత్ రెడ్డి ఇటీవల విమర్శలు చేశారు. అలా ఆయన మాట్లాడి వారం గడవక ముందే నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఆకాశానికి ఎత్తడం విశేషం. అది కూడా ఆయన సమక్షంలోనే.. "ఆరు గ్యారంటీలు అమలు చేయాలంటే భారీగా నిధులు కావాలి. కేంద్రం నుంచి కేటాయింపులు తెచ్చుకోవాలి. గత ప్రభుత్వానికి ఇది చేతకాలేదు. పైగా కేంద్రంతో గొడవ పెట్టుకుంది. దానివల్ల ఎలాంటి పరిణామాలు చవి చూడాల్సి వస్తుందో రేవంత్ కు తెలుసు. అందుకే కేంద్రంతో సహాయుదుతో అందుకే కేంద్రంతో సయోధ్య కోరుకుంటున్నాడు. తన ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రధానమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశాడు. తెలంగాణకు ఏం కావాలో చెప్పాడు. ఆ దిశలోనే అడుగులు వేస్తున్నాడని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు రేవంత్ మాట్లాడిన మాటలపై భారత రాష్ట్ర సమితి నాయకులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఒక్క వేదికపై ఒక్కతీరుగా మాట్లాడి, పరువు తీసుకుంటున్నారని ఆరోపించారు.. గుజరాత్ ముందు తెలంగాణ ను మోకారిల్లేలా చేశారని విమర్శిస్తున్నారు.

# నయా జూదంతో జనాలు గగ్గోలు

**వరంగల్ :** ఇప్పుడు మన వాళ్లు ఆడే నయా జూదం ఆటలో ఓడిన వారు అడవులపాలు కాదు.. ఏకంగా తమ జీవితాలనే ఛిద్రం చేసుకుంటున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. ఇది ఎదురుపడి ఆడే ఆట కానేకాదు. ప్రత్యక్షంగా సొమ్ములు పెట్టే పనీ లేదు. కానీ బ్యాంకు ఖాతా మాత్రం ఖాళీ అవుతోంది. ఈ ఆట దెబ్బకు సర్వస్వం కోల్పోయిన ధర్మరాజులూ లేకపోలేదు. "కాయ్ రాజా కాయ్" అంటూ ఒకప్పుడు తిరునాళ్లల్లో కనిపించిన పందేలు ఇప్పుడు ఆన్లైన్ వేదికగా జడలు విప్పాయి. మొబైల్ యాప్ లలో జూదం ఆడి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకునే వారు క్షణాల్లో పెద్ద మొత్తంలో నష్టపోయి దివాళా తీస్తున్నారు. అంతటితో ఆగకుండా ఆటో, నేనో తేల్చుకోవాలని పంతంపడుతున్న కొందరు అప్పులు చేసి మరీ ఆటలో గుమ్మరిస్తున్నారు. చివరికి మళ్లీ డబ్బులు పోగొట్టుకుని చేసిన అప్పులు తీర్చలేక ఉన్న ఆస్తులు అమ్మేం దుకు సైతం తెగిస్తున్నారు. ఆస్తులు లేని వారు మరో మార్గం దొరక్క ఇక చావే శరణ్యమని భావించి బలవన్మరణానికి పాల్పడుతున్నారు. ఇంకొందరు మానసిక ఆందోళనలో పడి కుటుంబాలను ఛిద్రం చేసుకుంటున్నారు. సిద్దిపేట జిల్లాకు చెందిన ఓ గన్ మెన్ ఆన్లైన్ బెట్టింగ్ కోసం చేసిన అప్పులు తీర్చేదారిలేక, భార్యా పిల్లలను చంపి తానూ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ పలువురు యువత, ఉద్యోగులు ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. ఇదే కారణంతో కొద్ది నెలల కిందట సత్తుపల్లి నియోజకవర్గంలో ఓ పచ్చని సంసారం ఆగమైంది. ఆన్లైన్ లో బెట్టింగ్ పెట్టి సులువుగా డబ్బు సంపాదించాలనుకుంటున్న కొందరు యువకులు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జూదం ఏదైనా ఆ ఊబి లోంచి బయటపడటమే ఉత్తమమని పోలీసులు, మానసిక నిపుణులు సూచిస్తున్నారు. సత్తుపల్లికి చెందిన ఓ వ్యక్తి అమెరికాలో ఉద్యోగం చేసి బాగా సంపాదించాడు. భార్యా పిల్లలతో సుఖ సంతోషాలతో జీవనం సాగించాడు. ఈ క్రమంలో సులభమైన పద్ధతిలో మరింత డబ్బు సంపాదించాలనే అత్యాశ అతని మెదడును తొలిచింది. ఇందుకు ఆన్లైన్ బెట్టింగ్ మాత్రమే సరైన వేదిక అనుకుని బెట్టింగ్ మాయలో పడ్డాడు. చివరకు తీవ్రంగా నష్టాలపాలయ్యాడు. ఆర్థికంగా నష్టపోయిన తర్వాత ఇంట్లో గొడవలు మొదలయ్యాయి. డబ్బు పోగొట్టుకున్న విషయమై భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో తిరిగి సత్తుపల్లికి వచ్చేశారు. అప్పటికే తీవ్ర మనస్తాపంతో ఉన్న ఆ ఇల్లాలు.. తన ఇద్దరు పిల్లలతో సహా చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడడం హృదయాలను పిండేసింది. పెనుబల్లి మండలం లో ఓ గ్రామానికి చెందిన వ్యక్తి ఈ మధ్య కాలంలో ఆన్లైన్, క్రికెట్ బెట్టింగుల్లో పెట్టుబడులు పెట్టి దాదాపు రూ.2.50 కోట్లు నష్టపోయాడు. పీకల్లోతు అప్పుల్లోంచి బయటపడటం కోసం తీవ్రంగా ప్రయత్నించాడు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపైనా సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు మండలాల్లో ఎంతో మంది యాప్ ద్వారా పందేలు కాసి తీవ్రంగా నష్టపోయారు. బెట్టింగ్.. ప్రసుత్తం పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా 18 నుంచి 40ఏళ్లలోపు వారిని విపరీతంగా ఆకర్షిస్తున్న జాడ్యం ఇది. చెమటోడ్చి సంపాదించడానికి మొగ్గు చూపని యువత ఇలాంటి వ్యాపకాలతో కోటీశ్వరులు కావాలని కలలు కంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే కోరికతో స్నేహితుల ద్వారా ఆన్లైన్ ప్రకటనల ప్రలోభాలతో ఈ ఉచ్చులోకి దిగుతున్నారు. జూదం నిర్వాహకులు మొన్నటి ప్రపంచ కప్ క్రికెట్ పోటీలు, ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలనూ పందేలకు వేదికగా మలుచుకోవడం గమనార్హం. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలుసైతం ఈ బెట్టింగ్ వేదిక మీదికి వచ్చి చేరడం గమనార్హం. 'ఏ అభ్యర్థి గెలుస్తాడు? ఏపార్టీ అధికారంలోకి వస్తుంది?' అంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా బెట్టింగులు కాసినట్లు సమాచారం. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన ఉన్న వారికి ఆన్లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగు సైబర్ నేరగాళ్లు ఎర వేస్తున్నారు. తొలుత కొంత లాభం ఆశ చూపి ఆ తర్వాత కదలకుండా ఉచ్చు బిగించి అందినకాడికి దోచేస్తున్నారు. ధనిక, పేద, మధ్య తరగతి, చిరు వ్యాపారులు, ఉద్యోగులు, యువత అనే తేడా లేకుండా ఎవరో ఒకరు తరచూ మోసపోతూనే ఉన్నారు.బాధితుల్లో అత్యధికులు స్మార్ట్ ఫోన్ లపై గంటల కొద్దీ సమయం గడుపుతున్న వారే ఉండటం గమనార్హం. తొలుత కొంత నష్టపోతున్న ఆటగాళ్లు మళ్లీ తిరిగి పొందలేకపోతామా? అన్న ధీమాతో అప్పులు చేసి మరీ ఆటలో గుమ్మరిస్తున్నారు. సులువుగా అప్పు దొరుకుతుండటంతో ఆన్లైన్ రుణ యాప్ లను ఆశ్రయిస్తుండటం మరో ఊబిలోకి దిగుతున్నట్లు అవుతోంది. ఇలా తప్పుల మీద తప్పులు చేస్తూ చివరికి తమను తామే కాపాడుకోలేనంత ఉచ్చులోకి వెళ్లిపోతున్నారు. అప్పులు ఇచ్చిన వ్యక్తులు వేధిస్తున్న క్రమంలో డిప్రెషన్ కు లోనవుతున్నారు. అప్పుల బాధ భరించలేక ఆస్తులు అమ్ముకున్న వారు కొందరుంటే ఆత్మహత్యలకు పాల్పడి జీవితాలను, కుటుంబాలను ఛిద్రం చేసుకుంటున్న వారు లేకపోలేదు. అయితే గుట్టుచప్పుడు కాకుండా ఆన్లైన్ లో సాగిపోతున్న ఈ నయా జూదానికి పోలీసులు సైతం ముకు తాడు వేయలేకపోతున్నారు. ఆస్తులు కోల్పోయి ఆత్మహత్యలు జరిగినప్పుడు మాత్రమే ఇవి వెలుగు చూడటం విచారకరం

# స్థానిక వార్తలు

# భారతదేశ జీడీపీ వృద్ధి అంచనాలను భారీగా పెంచిన అంతర్జాతీయ రేటింగ్ సంస్థ

## ఆన్లైన్ షాపింగ్ పెరగడానికి కారణం ఇదే..



ముంబయి: ఈ మధ్యకాలంలో ఆన్లైన్ షాపింగ్ అంటే క్రేజ్ బాగా పెరిగిపోయింది. బిజీ లైఫ్లో షాపింగ్ మాల్ కెళ్ళి షాపింగ్ చేయడం అంత ఈజీ పని కాదు. అందుకని చాలా మంది ఆన్లైన్ని ఆశ్రయిస్తున్నారు. గుండు పిన్నిస్ నుంచి టీవీ, ఫ్రిడ్జ్ లాంటివి అన్ని ఆన్లైన్లో అందుబాటులో ఉంటున్నాయి. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫీచర్స్తో వస్తున్న అన్ని వస్తువులు ఆన్లైన్లో విరివిగా లభిస్తున్నాయి. దీంతో చాలామంది ఆన్లైన్ని ఎక్కువగా ప్రిఫర్ చేస్తున్నారు. ఆన్లైన్ షాపింగ్కు పెరిగిన క్రేజ్తో దాదాపు దేశంలో 60 శాతంకి పైగా యాప్స్ ద్వారా ఆన్లైన్ షాపింగ్ చేస్తున్నారని ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ ఇండియా తాజాగా విడుదల చేసిన రిపోర్టులో వెల్లడైంది. దాదాపుగా గత కొన్ని సంవత్సరాలలో 12 కోట్లకు పైగా ఆన్లైన్ షాపింగ్ చేశారని రిపోర్టు తెలిపింది. ఈ రిపోర్టు ప్రకారం బయట షాపింగ్ మాల్?లో అందుబాటులో ఉండే స్టాక్ చాలా తక్కువగా ఉండడం లేక లేటెస్ట్ స్టాక్ అందుబాటులో లేకపోవడం కారణంగా చాలామంది ఆన్లైన్ షాపింగ్ వైపు చూస్తున్నారని రిపోర్ట్ తెలిపింది. ఆన్లైన్ షాపింగ్ లో లేటెస్ట్, పాపులర్ ప్రొడక్ట్ ఎక్కువగా అందుబాటులో ఉండడం వాటికి డిస్కౌంట్లు, రిఫండ్స్, రివ్యూస్ ,రేటింగ్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండడంతో ఆన్లైన్ షాపింగ్ చేసే వారి సంఖ్య బాగా పెరుగుతుంది అని రిపోర్ట్ వెల్లడించింది. ఈ మధ్యకాలంలో మేజర్ మెట్రో సిటీస్ తో పాటు శివారు ప్రాంతాలకి, చిన్నచిన్న సిటీ లకు ఈ ఆన్లైన్ షాపింగ్ విస్తరించిందని తెలిపింది. దేశవ్యాప్తంగా వివిధ వర్గాలకు చెందిన 200 మందిని సర్వే చేసి జూషి ఇండియా పేర్కొంది. పెరిగిన ఆన్లైన్ షాపింగ్ కి ఫేస్బుక్ ,ఇన్స్టాగ్రామ్ ,యూట్యూబ్ లాంటి సోషల్ మీడియా ఎక్కువగా ప్రభావం చూపుతున్నాయని పేర్కొంది. ఇలా సోషల్ మీడియాలో చూసి కొత్త బ్రాండ్స్?తోపాటు ఆన్లైన్ ట్రై చేసేవారు 62 శాతం మంది ఉన్నారని ఆ నివేదిక వెల్లడించింది.

## టాటా మోటార్స్.. రెండు కంపెనీలుగా



**న్యూఢిల్లీ:** టాటా మోటార్స్ను రెండు వేర్వేరు నమోదిత సంస్థలుగా విభజించాలనే ప్రతిపాదనకు సోమవారం బోర్డు ఆమోదం తెలిపింది. వాణిజ్య వాహనాల వ్యాపారం, దాని సంబంధిత పెట్టుబడులు ఒక సంస్థగాబీ ప్రయాణికుల వాహనాల (పీవీలు) వ్యాపారాలు, ఈవీలు (విద్యుత్ వాహనాలు), జేఎల్ఆర్ (జాగ్వార్ ల్యాండ్ రోవర్), దాని సంబంధిత పెట్టుబడులు మరొక సంస్థగా విడదీయాలనుకుంటున్నట్లు ఎక్స్ఛేంజీలకు టాటా మోటార్స్ సమాచారమిచ్చింది. ఎన్సీఎల్టీ స్కీమ్ ఆఫ్ అరేంజ్మెంట్ కింద ఈ విభజన ప్రక్రియ జరుగుతుందని, టాటా మోటార్స్ వాటాదార్లందరికీ ఈ రెండు నమోదిత సంస్థల్లో షేర్లు లభిస్తాయని కంపెనీ తెలిపింది. 'ప్రస్తుతం 3 వాహన వ్యాపారాలు స్వతంత్రంగా స్థిరమైన పనితీరు ప్రదర్శిస్తున్నాయి. విభజన ద్వారా విపణిలో ఉన్న అవకాశాలను ఒడిసి పట్టుకునేందుకు, ఆయా విభాగాల్లో దృష్టి కేంద్రీకరించేందుకు అవకాశం లభిస్తుంది. వాటాదార్లు, రుణదాతలు, నియంత్రణ సంస్థల అనుమతులు రావడానికి మరో 12-15 నెలల సమయం పట్టొచ్చు. ఈ విభజనతో ఉద్యోగులు, వినియోగదార్లు, మా వ్యాపార భాగస్వాములపై ఎలాంటి ప్రభావం పడద'ని టాటా మోటార్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ వెల్లడించారు.




ముంబయి: డిసెంబర్తో ముగిసిన మూడవ త్రైమాసికంలో భారత్ ఆర్థికాభివృద్ధి అందరి అంచనాలను మించిపోయింది. విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ మధ్యకాలంలో స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ) 8.4 శాతం వృద్ధిచెందింది. తయారీ రంగం రెండంకెల్లో వృద్ధిచెందడం, మైనింగ్, నిర్మాణ రంగాలు మంచి పనితీరును కనపర్చడంతో ఈ వృద్ధి రేటు సాధ్యపడింది. మాంద్యం బారిన పడే అవకాశం లేని కొన్ని దేశాలు ఉన్నాయి. ఐరోపాలో అతిపెద్ద దేశాల్లో ఒకటైన జర్మనీ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ప్రపంచంలోనే అతిపెద్ద సూపర్ పవర్ అయిన అమెరికా ఆర్థిక గణాంకాలు అంత బాగా లేవు. మూడో త్రైమాసిక గణాంకాలను పరిశీలిస్తే.. భారత్ వృద్ధిరేటు 8 శాతం దాటిందంటే ఎవరూ నమ్మలేకపోతున్నారు. ఈ కారణంగా, అమెరికన్ ఆర్థిక సంస్థలు మొత్తం సంవత్సరానికి భారతదేశ వృద్ధి అంచనాలను పెంచాయి. కొద్ది రోజుల క్రితం, జర్మనీలోని అతిపెద్ద బ్యాంకులలో ఒకటైన డ్యుయిష్ భారతదేశ ఆర్థిక వృద్ధి అంచనాలను పెంచింది. అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ అయిన మూడీస్ తన అంచనాలను ఎంతమేరకు పెంచిందని గణాంకాల నుండి అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం? రేటింగ్ ఏజెన్సీ మూడీస్ సోమవారం 2024 ఆర్థిక సంవత్సరానికి భారతదేశ జిడిపి వృద్ధి అంచనాను 6.1 శాతం నుండి 6.8 శాతానికి పెంచింది. డిసెంబర్ త్రైమాసికంలో భారతదేశ జిడిపి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని అంచనాలను మించిపోయింది. రాయిటర్స్, ఇద్దరు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ.. జీడీపీని పెంచడానికి సబ్సిడీలు గణనీయంగా తగ్గడం దీనికి కారణమని పేర్కొంది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 8.4 శాతం చొప్పున వృద్ధి చెందింది. ఇది ఒకటిన్నర సంవత్సరాలలో అత్యంత వేగవంతమైనది. రాయిటర్స్ సర్వేలో వేగం 6.6 శాతంగా అంచనా వేయబడింది. మూడీస్ తన గ్లోబల్ మాక్రో ఎకనామిక్ ఔట్లుక్-2024లో భారత ఆర్థిక వ్యవస్థ మంచి పనితీరు కనబరిచిందని, 2023లో ఊహించిన దానికంటే బలంగా ఉన్నందున, 2024లో మా వృద్ధి అంచనాను 6.1 శాతం నుండి 6.8 శాతానికి పెంచామని పేర్కొంది. జి-20 దేశాలలో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుంది. 2025లో భారత జిడిపి వృద్ధి రేటు 6.4 శాతంగా ఉంటుందని మూడీస్ అంచనా వేసింది. సెప్టెంబర్-డిసెంబర్ త్రైమాసికాల నుండి ఆర్థిక వ్యవస్థ బలమైన ఊపు 2024 మార్చి త్రైమాసికంలో కొనసాగుతుందని అధిక-ఫ్రీక్వెన్సీ సూచికలు సూచిస్తున్నాయని రేటింగ్ ఏజెన్సీ తెలిపింది. పటిష్టమైన జిఎస్టి వసూళ్లు, పెరుగుతున్న వాహన విక్రయాలు, వినియోగదారుల విశ్వాసం, రెండంకెల రుణాల వృద్ధి పట్టణ డిమాండ్ బలంగానే ఉన్నట్లు చూపుతున్నాయని మూడీస్ పేర్కొంది.

## తగ్గుముఖం పడుతున్న వెల్లుల్లి పెరుగుతున్న ఉల్లిపాయ ధర..

చలికాలం తగ్గడంతో వెల్లుల్లి ధరలు తగ్గుముఖం పట్టాయి. కొద్ది రోజుల క్రితం వరకు వెల్లుల్లి ధర రూ.600కి చేరువైంది. ఇది ఇప్పుడు దాదాపు రూ.400 కోటలకు పడిపోయింది .ఇప్పుడు వెల్లుల్లి ధరల నుంచి సామాన్యులకు ఊరట లభిస్తుండగా, ఉల్లి కన్నీళ్లు పెట్టించేందుకు సిద్ధమవుతోంది. ఉల్లి ధరలు మరోసారి పెరగడం ప్రారంభమైంది. ఢిల్లీలోని ఆజాద్పూర్ మండిలో ఉల్లి ధరలు కిలోకు 2 నుంచి 3 రూపాయలు పెరిగాయి. ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు భావిస్తున్నారు. ఇంతకీ ఉల్లి ధరలు ఒక్కసారిగా ఎందుకు పెరగడం ప్రారంభమైంది. ఈ నిర్ణయం తర్వాత ఢిల్లీలోని ఆజాద్పూర్ మండిలో గతంలో కిలో రూ.15 నుంచి 25కి విక్రయించిన ఉల్లి ఇప్పుడు రూ.17 నుంచి 27కి పెరిగింది. ఇదే మార్కెట్లో ఉల్లి వ్యాపారం చేస్తున్న రమేష్ శర్మ ప్రకారం.. రానున్న రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. గణాంకాలను పరిశీలిస్తే, ఢిల్లీలోని ఉల్లి మార్కెట్లకు రోజుకు 70 నుంచి 80 ట్రక్కులు వస్తుంటాయి. ఈ ఉల్లి మార్కెట్ నుంచి రిటైల్ మార్కెట్కు వెళుతుంది. ప్రభుత్వ నిర్ణయంతో రానున్న రోజుల్లో రాక తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. రాక తగ్గితే ఉల్లి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇటీవల కూడా ఉల్లి ధరలు ఒక్కసారిగా పెరిగాయి. అప్పుడు, ప్రభుత్వం చేసిన ప్రయత్నాల తర్వాత దాని పెరుగుతున్న ధరలను నియంత్రిం చవచ్చు. ప్రభుత్వం నాఫెడ్, ఇతర ప్రభుత్వ దుకాణాలలో చౌకైన ఉల్లిపాయలను విక్రయించడం ప్రారంభించింది. మీడియా నివేదికల ప్రకారం, నేషనల్ కోఆపరేటివ్ ఎక్స్పోర్ట్స్ లిమిటెడ్ ద్వారా బంగ్లాదేశ్కు 50 వేల టన్నుల ఉల్లిని ఎగుమతి చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతినిస్తూ శుక్రవారం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్



ట్రేడ్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో శనివారం కూరగాయల మార్కెట్లో ఉల్లి ధరలు ఒక్కసారిగా పెరిగాయి. మార్కెట్లో క్వింటాల్కు రూ.200 నుంచి రూ.300 వరకు ధర పెరిగింది.

# స్పోర్ట్స్

# టీ20ల్లో చెత్త రికార్డు.. చెన్నైని కలవరపరుస్తున్న యువ పేసర్ ఫామ్

శ్రీలంక యువ పేసర్ మథీష పథిరన పొట్టి క్రికెట్లో చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. ఒకే మ్యాచ్లో అత్యధిక ఎక్స్ట్రాలు ఇచ్చిన బౌలర్గా రికార్డు సాధించాడు. బంగ్లాదేశ్తో జరిగిన తొలి టీ20లో పథిరన 12 ఎక్స్ట్రాలు ఇచ్చాడు. అందులో 9 వైడ్స్, 3 నో బాల్స్ ఉన్నాయి. అతడు అదనంగా 12 పరుగులు సమర్పించాడు. నాలుగు ఓవర్లలోనే ఒక వికెట్ తీసి 56 పరుగులు ఇచ్చాడు. ఐపీఎల్ 17వ సీజన్ ముందు ఈ యంగ్స్టర్ లయ తప్పడంతో చెన్నై సూపర్ కింగ్స్ శిబిరం ఆందోళన చెందుతోంది. నిరుడు ఐపీఎల్లో పథిరణ అద్భుతంగా రాణించాడు. 12 మ్యాచుల్లో 19 వికెట్లు కూల్చాడు. యార్కర్ స్పెషలిస్ట్ అయిన అతడు ఢిల్లీ క్యాపిటల్స్పై 3/15తో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. సంచలన బౌలింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న అతడు సీఎస్కే తరఫున అత్యధిక వికెట్ల వీరుడిగా నిలిచాడు.




### మలింగ రికార్డు బ్రేక్

ఐదు ఏండ్లగా చెక్కు చెదరని రికార్డు బద్దలు కొట్టాడు. అఫ్గనిస్థాన్తో బుధవారం జరిగిన ఆఖరి టీ20లో పథిరన రెండు వికెట్లు తీసి.. ఒక టీ20 ద్వైపాక్షిక సిరీస్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన లంక బౌలర్గా అవతరించాడు. దాంతో, యార్కర్ కింగ్ లసిత్ మలింగ పేరిట ఉన్న రికార్డు తుడిచిపెట్టుకు పోయింది. అఫ్గనిస్థాన్తో జరిగిన మూడు మ్యాచుల పొట్టి సిరీస్లో పథిరన 8 వికెట్లు పడగొట్టాడు. దాంతో, మలింగ రెండో స్థానానికి పడిపోయాడు. 2019లో న్యూజిలాండ్తో జరిగిన మూడు టీ20ల సిరీస్లో మలింగ 7 వికెట్లు తీశాడు. అయితే.. 2002లో దుష్మంత చమీర కూడా ఆస్ట్రేలియాపై 7 వికెట్లు పడగొట్టి ఆ రికార్డును సమం చేశాడు.

# విదర్భకు 4 వికెట్లు - మధ్యప్రదేశ్ 93 పరుగులు.. రసవత్తర పోరులో రంజీ ఫైనల్ చేరేదెవరు?

విదర్భ - మధ్యప్రదేశ్ మధ్య నాగ్పూర్ వేదికగా జరుగుతున్న రంజీ ట్రోఫీ తొలి సెమీస్ పోరు రసవత్తరంగా సాగుతోంది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి విదర్భ విజయానికి 4 వికెట్ల దూరంలో ఉండగా మధ్యప్రదేశ్ 93 పరుగులు చేయాల్సి ఉంది. మరో రోజు ఆట మిగిలి ఉన్న ఈ మ్యాచ్లో ఏ జట్టును గెలుపు వరించేనన్నది ఇప్పుడు ఆసక్తికరం. 321 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి మధ్యప్రదేశ్.. 228 పరుగులకు 6 కీలక వికెట్లు కోల్పోయింది. నాగ్పూర్లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్లో తొలి ఇన్నింగ్స్లో విదర్భ.. 170 పరుగులకు ఆలౌట్ అవగా మధ్యప్రదేశ్ 252 పరుగులు చేసింది. 82 పరుగుల తొలి ఇన్నింగ్స్ లోటుతో రెండో ఇన్నింగ్స్లో బ్యాటింగ్కు వచ్చిన విదర్భ.. 402 పరుగుల భారీ స్కోరు సాధించింది. యశ్ రాథోడ్ (141), అకాశ్ వాడ్కర్ (77), అమన్ మోఖాడె (59)లు రాణించారు. ఫలితంగా విదర్భ.. మధ్యప్రదేశ్ ఎదుట 321 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. భారీ ఛేదనలో భాగంగా బ్యాటింగ్ ఆరంభించిన మధ్యప్రదేశ్కు ఆరో ఓవర్లోనే తొలి షాక్ తాకింది. హిమాన్షు మంత్రి (8) త్వరగానే ఔటయ్యాడు. కానీ రెండో వికెట్కు యశ్ దూబే (94), హర్ష్ గాలి (67)లు రెండో వికెట్కు 106 పరుగులు జోడించారు. ఈ జోడీని యశ్ ఠాకూర్ విడదీశాడు. ఆ తర్వాత వచ్చిన ఆటగాళ్లలో ఒక్కరు కూడా 20 పరుగులు కూడా చేయలేదు. సాగర్ సొలాంకి (12), శుభ్మన్ ఎస్ శర్మ (6), వెంకటేశ్ అయ్యర్ (19) లు విఫలమయ్యారు. నాలుగో రోజు ఆట మరో మూడు ఓవర్లలో ముగుస్తుందనగా 94 పరుగులు చేసి సెంచరీ దిశగా సాగుతున్న యశ్ దూబేను సర్వతె ఔట్ చేయడంతో మధ్యప్రదేశ్ ఆరో వికెట్ కోల్పోయింది. ఇక ఆ జట్టులో మిగిలింది టెయిల్ఎండర్లే. ఈ నాలుగు వికెట్లను ఎంత త్వరగా తీయగలిగితే విదర్భకు అంత మంచిది. రంజీ రెండో సెమీస్లో తమిళనాడును ఓడించిన ముంబై.. ఇప్పటికే ఫైనల్ చేరిన విషయం విదితమే




## ఫైనల్ క్వాలిఫయింగ్ రౌండ్లో నగాల్.. భారీ ప్రైజ్మనీ ఖాయమేనా?




భారతటెన్నిస్ స్టార్ ఆటగాడు సుమిత్ నగాల్ మరో విజయం సాధించాడు. అమెరికాలో జరుగుతున్న ఇండియన్ వెల్స్ లో బోణీ కొట్టాడు. తొలిసారి ఈ టోర్నీలో తలపడుతున్న నగాల్.. అమెరికాకు చెందిన స్టెఫాన్ డొస్టానిక్ను చిత్తుగా ఓడించాడు. 97వ ర్యాంకర్ అయిన నాగల్ 'వైల్డ్ కార్డ్' ఎంట్రీ సాధించిన స్టెఫాన్ను రెండు సెట్లలో మట్టికరిపించాడు. 68 నిమిషాల పాటు సాగిన పోరులో 6-2, 6-2తో ఓడించి ఫైనల్ క్వాలిఫయింగ్ రౌండ్కు అర్హత సాధించాడు. దక్షిణకొరియాకు చెందిన సియాంగ్ చాన్ హాంగ్ను నగాల్ ఢీకొట్టనున్నాడు. ఫైనల్ క్వాలిఫయింగ్ రౌండ్కు చేరినందకు నగాల్కు 10 పాయింట్లు లభిస్తాయి. అంతేకాదు 14,400 డాలర్లు అంటే.. భారతీయ కరెన్సీలో రూ.11 లక్షల ప్రైజ్మనీ దక్కనుంది. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్లో సంచన విజయాలు సాధించిన నాగల్.. 'రేస్ టు ఇండియన్ వెల్స్' టోర్నీలోనూ అదరగొట్టాడు. దాంతో, ఈ యంగ్స్టర్ నేరుగా ఇండియన్ వెల్స్ టోర్నీకి క్వాలిఫై అయ్యాడు. ప్రతిష్ఠాత్మక ఆస్ట్రేలియన్ ఓపెన్ తొలి రౌండ్లో కజకిస్థాన్ ఆటగాడు అలెగ్జాండర్ బబ్లిక్పై నగాల్ గెలుపొందాడు. తొలి సెట్ నుంచి ధాటిగా ఆడి 6-4, 6-2, 7-6తో బబ్లిక్ను చిత్తు చేశాడు. ఈ విజయంతో నాగల్ మూడేండ్ల తర్వాత ఒక గ్రాండ్స్లామ్ టోర్నీలో రెండో రౌండ్కు దూసుకెళ్లాడు. అంతేకాదు గ్రాండ్స్లామ్ చరిత్రలో సీడెడ్ ప్లేయర్ను ఓడించిన రెండో భారతీయుడిగా నాగల్ రికార్డు నెలకొల్పాడు. 1988లో రమేశ్ కృష్ణన్ తొలిసారి ఈ ఫీట్ సాధించాడు.

## కమల్ హాసన్-దుల్కర్ సల్మాన్ కాంబోపై షాకింగ్ న్యూస్..!



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటారు కమల్ హాసన్ దుల్కర్ సల్మాన్.ఈ ఇద్దరి కాంబోలో సినిమా వస్తుందంటే క్రేజ్ ఎలా ఉంటుంది. ఇదే విషయాన్ని నిజం చేస్తూ కమల్ హాసన్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటైన 'థగ్ లైఫ్'లో దుల్కర్ సల్మాన్‌ను తీసుకున్నట్టు ప్రకటించారు మేకర్స్. సిల్వర్ స్క్రీన్‌పై దుల్కర్, కమల్ కాంబోను ఎంజాయ్ చేయొచ్చని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న అభిమానులను నిరాశ కలిగించే వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ ప్రాజెక్టులో దుల్కర్ సల్మాన్ నటించడం లేదు. మణిరత్నం దర్శకత్వంలో %ఖఎ%234 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం నుంచి దుల్కర్ సల్మాన్ తప్పుకున్నట్టు అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ప్రస్తుతం లక్కీ భాస్కర్, సూర్య 43, %ఖుఋత్ఘు% సినిమాలతో బిజీగా ఉన్నాడు సూర్య. డేట్స్ సర్దుబాటు కాని కారణంగా కమల్‌హాసన్ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. థగ్ లైఫ్‌లో ఐశ్వర్యలక్ష్మి, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, , త్రిష, జయం రవి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ అండ్ టీంతో డిజైన్ చేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. థగ్ లైఫ్ చిత్రాన్ని కమల్ హాసన్-ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

## కన్నప్ప కోసం ప్రభు దేవా



డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' రెండో షెడ్యూల్‌ను ఇటీవలె ప్రారంభించారు. కన్నప్ప సినిమా కోసం ఇండియాలోని స్టార్ క్యాస్ట్ అంతా రాబోతోంది.టాప్ టెక్నీషియన్స్ అంతా కూడా కన్నప్ప కోసం పని చేస్తున్నారు. అయితే కన్నప్ప మూవీకి ఇండియన్ టాప్ కొరియోగ్రాఫర్, ఇండియన్ మైఖెల్ జాక్సన్ ప్రభు దేవా రంగంలోకి దిగారు. కన్నప్ప సినిమాలోని పాటలకు ప్రభు దేవా కొరియోగ్రఫీ చేయబోతున్నారు. ఈ మేరకు ప్రస్తుతం న్యూజిలాండ్‌లో ప్రభు దేవాకు కన్నప్ప టీం స్వాగతం పలికింది. భారతదేశపు ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ ప్రభుదేవా ఇక ఇప్పుడు విష్ణు మంచు తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన 'కన్నప్ప' సెట్స్‌లో జాయిన్ అయ్యారు. అనేక పాటలకు కొరియోగ్రఫీని కంపోజ్ చేసే పనిలో ఉన్న ప్రభుదేవా రాకతో కన్నప్ప సినిమా మరో లెవెల్‌కు వెళ్లింది. ప్రభు దేవా కొరియోగ్రఫీ ఎలక్ట్రిఫైయింగ్ సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తుంది. రెండో షెడ్యూల్ న్యూజిలాండ్‌లో ప్రారంభమైందని కన్నప్ప మూవీ టీం ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. న్యూజిలాండ్, థాయ్‌లాండ్, ఇండియాకు చెందిన అత్యంత ప్రతిభావంతులైన ఆర్టిస్టులు, టెక్నిషియన్లతో షూటింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే. న్యూజిలాండ్‌లోని అందమైన ప్రదేశాల్లో సినిమాను షూట్ చేస్తున్నారు. విష్ణు మంచు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, ప్రభాస్ వంటి మహామ హులెంతో మంది నటిస్తున్నారు. మహా భారతం సీరియల్‌ను తీసిన ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి హాలీవుడ్ సినిమాటోగ్రఫర్ షెల్డన్ చౌ పని చేస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా రాబోతోన్న ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ల మీద మోహన్ బాబు నిర్మిస్తున్నారు.

## లహ్యాపీ బర్త్ డే టు సుమతి..
## మీనాక్షి చౌదరి 'లక్కీ భాస్కర్' లుక్ వైరల్



తెలుగులో వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతోంది హర్యాన్వీ భామ మీనాక్షి చౌదరి బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ బ్యూటీ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్ పోషిస్తున్న 'లక్కీ భాస్కర్' ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి సుమతి పాత్రలో నటిస్తోంది. ఈ భామకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. చీరకట్టులో గుమ్మం ముందు కూర్చొని చిరునవ్వులు చిందిస్తున్న మీనాక్షి చౌదరి లుక్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాలో ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ బ్యాంకు ఉద్యోగిగా కనిపించబోతున్నట్టు టాలీవుడ్ సర్కిల్ టాక్. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.మీనాక్షి చౌదరి ప్రస్తుతం విశ్వక్‌సేన్‌తో కలిసి %ఙూ% 10లో నటిస్తోంది. దీంతోపాటు వరుణ్ తేజ్ పాన్ ఇండియా సినిమా మట్కాలో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు విజయ్ నటిస్తోన్న %+ూాూ% కూడా ఈ భామ ఖాతాలో ఉంది.

## సురభి ఇంట్రెస్టింగ్ కామెంట్స్!



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్‌సేన్ ఇటీవల నటించిన మూవీ గామి. మార్చి 8న ప్రేఓకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాకు విద్యధర్ కాగితపు డైరెక్షన్‌లో కార్తీక్ కల్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై కార్తీక్ శభరీష్ ప్రొడ్యూసర్ గా తెరకెక్కించారు.చాందిని చౌదరి హీరోయిన్గా నటించిన ఈ సినిమాను.. విసెల్యులాయిడ్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని రిలీజ్ చేయనున్నారు. తాజాగా ఈ సినిమా గురించి హీరోయిన్ చాందిని చౌదరి ఎన్నో ఇంట్రెస్టింగ్ విషయాలను విలేకరులతో షేర్ చేసుకుంది. గామి ప్రాజెక్టు గురించి ఆమె మాట్లాడుతూ మొదటి రోజు నుంచే నేను షూటింగ్‌లో పాల్గొన్నానని.. మను సినిమా టైంలో డైరెక్టర్ విద్యాధర నాకు పరిచయమయ్యారని వివరించింది. గామి అంటే గోల్డ్ సీఖర్.. తను అనుకున్న గమ్యాన్ని చేదించేవాడు అంటూ చెప్పుకొచ్చింది. వారణాసి, కుంభమేళా, కాశ్మీర్, హిమాలయాలు ఇలా ఎన్నో రియల్ లొకేషన్స్ లో ఈ సినిమాను అద్భుతంగా రూపొందించాం. అందరం ఒకే బస్సులో వెళ్లి సూర్యాస్తమయం వరకు షూటింగ్ చేసి రిటర్న్ అయ్యేవాళ్ళం. షూటింగ్లో ఎన్నో సవాళ్లతో కూడిన పరిస్థితులు ఎదుర్కొన్నా. ముఖ్యంగా వాష్ రూమ్ యాక్సిస్ లేకపోవడం వల్ల వాటర్ కూడా తాగడం మానేసేదాన్ని. దాదాపు నెలపాటు ఇలా షూటింగ్లో కష్టపడ్డాం. ఇందులో చూపించిన స్టంట్స్ నిజంగానే చేశాం. గడ్డకట్టిన మంచుపర్వతాల మీద నడిచినప్పుడు కాళ్లు పగుళ్లు కూడా వచ్చాయి. పొరపాటున కింద పడితే ప్రాణానికి ప్రమాదం. అలాంటి టైం లో నా దగ్గర ఉన్న లగేజ్ ని పారేసి జంప్ చేసి లక్కీగా బయటపడ్డ. ఈ సినిమా షూటింగ్‌లో నా ప్రయాణం ఏదో అడ్వెంచర్స్ జర్నీలా అనిపించింది అంటూ ఆమె వివరించింది. ఇక గామికి ఐదోలు పడుతుందని మీకు తెలుసా అని విలేకరు ప్రశ్నించగా.. నాకు ఈ సినిమాకు సమయం పడుతుందని తెలుసు. చెప్పే కదా పెద్ద కాన్వాస్ లా అనిపించింది. మేము లిమిటెడ్ స్టాఫ్‌తో షూటింగ్ స్పాట్ కి వెళ్లాం.

## దీపికా పదుకోన్ తెలుగులో మాట్లాడనుందా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'కల్కి 2898 ఏడీ'.నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను వైజయంతీ మూవీస్ పతాకంపై అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, దీపికా పదుకోన్, దిశా పటానీలతో పాటు విలక్షణ నటుడు కమల్‌హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రీకరణ తుది దశకు చేరుకున్న కల్కి 2898 ఏడీ సినిమా మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఓ అప్‌డేట్ బయటికొచ్చింది. కల్కి 2898 ఏడీ సినిమాలో పద్మ అనే పాత్రలో దీపికా పదుకోన్ నటిస్తున్నారని సమాచారం. ఈ చిత్రంలోని తన పాత్రకు సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవాలని దీపిక అనుకుంటున్నారట. సొంత డబ్బింగ్ అయితే తన పాత్రకు మరింత న్యాయం చేయగలని దీపిక భావిస్తున్నారట. త్వరలోనే దీపిక వాయిస్‌కు డైరెక్టర్ నాగ్ అశ్విన్ ప్రాథమిక డబ్బింగ్ టెస్ట్ నిర్వహించి.. తుది నిర్ణయం తీసుకోనున్నారట. ప్రస్తుతం దీపిక తెలుగు నేర్చుకుంటుందట. మరి ఈ వార్తల్లో ఎంత నిజముందో తెలియాల్సి ఉంది. దీపికా తెలుగులో చేస్తున్న తొలి స్ట్రయిట్ సినిమా ఇదే.కల్కి 2898 ఏడీ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం ఇటలీలో జరుగుతోందని తెలిసింది. ప్రభాస్, దిశా పటానీలపై ఓ సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారట. ఇటలీలోని సార్డినియా ద్వీపంలో ఈ సాంగ్ షూటింగ్ జరుగుతుందని తెలిసింది. సుందరమైన లొకేషన్లలో ఈ పాటను తెరకెక్కిస్తున్నారని, విజువల్స్ బాగుంటాయని సమాచారం. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ సినిమా పై ఫాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు. మహాభారత కాలంలో మొదలై 2898 కాలంలో ఈ చిత్ర కథ ముగుస్తుందని దర్శకుడు నాగ్ అశ్విన్ ఇటీవల కథ గురించి తెలిపారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com